



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

బాణా సంచా తయారీ కేంద్రంలో
## పేలుడు ఘటనపై ప్రభుత్వానికి నివేదిక
- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సీఎం

4



## ప్రత్యేక కోర్టు ద్వారా లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణ

- విచారణ వేగవంతం చేయండి..
- నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన: సీఎం చంద్రబాబు



## లక్ష్యం.. సాధికారత!

- మహిళాభివృద్ధికున్న అవకాశాలన్నీ వినియోగించండి
- డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి
- ఉత్పత్తులవారీగా రాష్ట్రంలో క్లస్టర్లు ఏర్పాటు చేయండి
- స్టార్‌బక్స్ తరహాలో అరకు, మిల్లెట్ ఔట్‌లెట్లు
- డ్వాక్రా, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే అంశాన్ని పరిశీలించండి
- సెర్ప్-మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మెప్మా- మన మిత్ర యాప్ ప్రారంభించిన ముఖ్యమంత్రి

## శాంతిభద్రతలుంటేనే..
# పెట్టుబడులు సాధ్యం

- ఏపీలో రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది
- పోలీసుల గౌరవం పెంచుతాం...
- వారి కుటుంబాల సంక్షేమం బాధ్యత మాదే
- సోషల్ మీడియా నేరాలు పోలీసుశాఖకు ఓ సవాలు
- రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం చంద్రబాబు



## నేడు యూఏఈకి ముఖ్యమంత్రి

- పెట్టుబడుల సాధనకు మూడు రోజుల పర్యటన
- పారిశ్రామికవేత్తలతో రోడ్ షో, తెలుగు డయాస్పొరాకు హాజరు
- విశాఖ సమ్మిట్‌కు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్న సీఎం
- యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ
- మూడు రోజుల్లో 25 సమావేశాల్లో పాల్గొననున్న చంద్రబాబు

## యూజర్ ఫ్రెండ్లీగా పౌరసేవలు



- ప్రభుత్వ శాఖల సమాచారం కోసం అందుబాటులోకి ఏపీ సెర్చ్ బార్
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు

## ఏపీ వర్సిటీలతో జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు

- యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ వినతి
- స్టెమ్, ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీపై నైపుణ్యాభివృద్ధికి సహకరించాలి
- రెన్యువబుల్ ఎనర్జీ పరిశోధనలపై ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి
- యూనివర్శిటీని సందర్శించిన మంత్రి లోకేష్
- అధునాతన బోధనా పద్ధతులపై సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, పరిశోధకులతో భేటీ

## ఏపీలో సమర్థ నాయకత్వం



- అపార అనుభవం సీఎం చంద్రబాబు సొంతం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోగత తంతంత16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు పోటీపడితేనే భారత్ గెలుస్తుంది
- ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- ట్రిలియన్ డాలర్ ఎకానమీగా విశాఖను తీర్చిదిద్దుతాం
- విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సుకు తరలిరావాలి
- సిడ్నీలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి



## ఏపీ సీఫుడ్ పరిశ్రమకు అండగా నిలవండి

- ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి
- ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు కలిసి పనిచేయండి
- సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులతో భేటీలో మంత్రి లోకేష్ వినతి

## సుందర్ పిచాయ్ ఎంచుకున్నది భారత్‌ను!

- గూగుల్ వస్తోంది మన దేశానికే కదా అనే అర్థంలో ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్
- విశాఖలకు గూగుల్‌పై తమిళనాడులో రచ్చ
- అధికార, ప్రతిపక్షాల మాటల యుద్ధం
- సోషల్ మీడియాలో స్పందించిన మంత్రి లోకేష్

## ఏపీలో ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌లు

- ఏర్పాటులో సహకారం అందించండి
- ఆధునిక వ్యవసాయ నైపుణ్యాలను ఎన్‌జీ రంగా వర్సిటీతో పంచుకోండి
- వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ అగ్రిటెక్ పరిశోధకులకు మంత్రి లోకేష్ వినతి

# ఆక్వాకు శుభవార్త!

### ఆస్ట్రేలియాకు రొయ్యల ఎగుమతికి తొలి ఆమోదం - ఎక్స్‌లో మంత్రి లోకేష్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ఆక్వా రైతులకు, రొయ్యల ఎగుమతిదారులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. సుదీర్ఘ కాలంగా భారతీయ రొయ్యల ఎగుమతికి అడ్డుగా ఉన్న ఆస్ట్రేలియా దేశ ఆంక్షలు తొలగిపోయాయి. వైట్‌స్పాట్ వైరస్ (తెల్ల మచ్చ వ్యాధి) కారణంగా పొట్టు తీయని రొయ్యలపై ఆస్ట్రేలియా విధించిన ఆంక్షల వల్ల, మన దేశం నుండి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుండి, అక్కడికి రొయ్యలను ఎగుమతి చేయడం కష్టంగా మారింది. ఈ సమస్యను అధిగమించడానికి భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలు చేసిన విస్తృత కృషికి ఫలితంగా, భారతీయ రొయ్యల దిగుమతికి మంగళవారం తొలి ఆమోదం లభించింది. ఈ శుభవార్తను మంత్రి లోకేష్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలియజేశారు. భారతీయ రొయ్యల దిగుమతికి తొలి ఆమోదం లభించింది. దీనికి సహకరించిన భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. ఒకే మార్కెట్‌పై అతిగా ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, మనం కొత్త మార్కెట్‌లను తెరవడం, వాటి అన్వేషణ కొనసాగించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన భారీ సుంకాలతో ఏపీ ఆక్వారంగం సంక్షోభంలో పడింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ అక్కడి సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో మంగళవారం సమావేశమయ్యారు. ఏపీ-ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమతుల అంశంపై చర్చించారు. ఈ సమావేశం తర్వాత మంత్రి లోకేష్ రొయ్యల దిగుమతి అంశంపై ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం జారీ చేసిన షరతులతో కూడిన అనుమతులకు సంబంధించి పత్రాలతో మంత్రి లోకేష్ ట్వీట్ చేయడం విశేషం. రాష్ట్ర ఆక్వా రంగానికి ఇది నిజంగా శుభపరిణామం.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

- గత ఏడాది కిడ్నీ రోగులకు రూ.164 కోట్ల ఖర్చు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్




## శాంతిభద్రతలుంటేనే..

# పెట్టుబడులు సాధ్యం

- ఏపీలో రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది
- పోలీసుల గౌరవం పెంచుతాం...
- వారి కుటుంబాల సంక్షేమం బాధ్యత మాదే
- సోషల్ మీడియా నేరాలు పోలీసుశాఖకు ఓ సవాలు
- రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం చంద్రబాబు





అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్‌లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాంతిభద్రతలున్న చోటికే పెట్టుబడులు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసుశాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్‌కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతోపాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్‌కు చెందిన 10మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192మంది పోలీసులు అమరులయ్యారు. వారికి నివాళి అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ" అని కొనియాడారు.

### ఈగల్- శక్తి బృందాలతో ఆదర్శంగా ఏపీ పోలీస్ శాఖ

"శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖశాంతులుంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్‌పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్నిరంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్ధాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏతప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్, శక్తిబృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసేవారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి" అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.




### రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు

"సమాజంలో అశాంతి సృష్టించి... లబ్ధి పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు. వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతి సృష్టికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్‌గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని వాడుకుని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయస్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి..వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలామంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది" అని సీఎం స్పష్టం చేశారు.

### పోలీసు వ్యవస్థ బలోపేతం

"ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్‌ను చాలా పటిష్టంగా తయారు చేశాం. రౌడీయిజం చేయాలనుకున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనాలాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. విధుల కోసం కుటుంబాన్ని, సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు" అని ముఖ్యమంత్రి అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# లక్ష్యం.. సాధికారత!

- మహిళాభివృద్ధికున్న అవకాశాలన్నీ వినియోగించండి
- డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి
- ఉత్పత్తులవారీగా రాష్ట్రంలో క్లస్టర్లు ఏర్పాటు చేయండి
- స్టార్‌బక్స్ తరహాలో అరకు, మిల్లెట్ ఔట్‌లెట్లు
- డ్వాక్రా, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే అంశాన్ని పరిశీలించండి
- సెర్ప్-మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- మెప్మా- మన మిత్ర యాప్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్య రథం): మహిళా సాధికారతకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్నిరంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్నిరకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సీఎం చర్చించారు. డ్వాక్రా, మెప్మా సంఘాలు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "రాష్ట్రంలోని మహిళా శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చైతన్యం వచ్చింది. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలి" అని సూచించారు. ఐటీరంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసే రోజుల్లో చాలామంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. నిరక్షరాస్యులుగా ఉన్న మహిళల్లో చైతన్యం తెచ్చి అద్భుతాలు సృష్టించాం. ఇప్పుడు మహిళ సంఘాలు రూ.20,739కోట్లను పొదుపు చేయగలుగుతున్నారు. దీనికి రెండింతలు బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకోగలుగుతున్నారు. ఈ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు చేయగలిగే సంస్థలు తక్కువ. పైగా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించడంలో ముందుంటారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడంలో డ్వాక్రా మహిళలకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. సుమారు 99శాతంమందికి పైగా మహిళలు తాము తీసుకున్న బ్యాంకు రుణాలను చెల్లిస్తున్నారు. కేవలం 0.02 శాతం మంది మహిళల మాత్రమే వెనక్కి తగ్గుతున్నారు. ఇంతటి పెద్ద నెట్‌వర్క్ ఎక్కడా ఉండదు. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం వీళ్లు చేస్తున్న పొదుపునకు మించిన స్థాయిలో మరింతగా పొదుపు చేయించడం.. వారిని వ్యాపారులుగా.. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం వైపునుంచి పూర్తి సహకారం అందించాలి. ఇదే సమయంలో డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను.. వాళ్లు బ్యాంకు లోన్లద్వారా తీసుకునే రుణాలను ఏవిధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

## స్వయం సహాయక మహిళలకు గంటల్లో బ్యాంకు రుణాలు


"స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి. గంటల్లోనే రుణాలందిస్తామని బ్యాంకర్లు చెబుతున్నారు. ఇది అమలవుతుందో లేదో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించండి. తీసుకున్న రుణాలతో వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహించండి. వారికి వ్యాపార అవకాశాలు మరింతగా పెరిగేలా డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ రావాలి. డ్వాక్రా మహిళల్లోని టాలెంట్ గుర్తించడం... స్థానికంగా ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవడం.. టెక్నాలజీని ఉపయోగించుకోవడం వంటి అంశాల ద్వారా డ్వాక్రా మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని సూచించారు. పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ బిజినెస్, ఆక్వా, టూరిజంవంటి రంగాల్లో మహిళా ఉత్పత్తులకు ఎలాంటి మార్కెట్ ఉంటుందో అన్వేషించి... వారికి అవకాశాలు కల్పించాలి. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా 100 వరకు ప్రొడెక్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం డ్వాక్రా మహిళల తలసరి ఆదాయం రూ.1,45,000గా ఉంది. ఇది మరింతగా మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఐటీని ప్రమోట్ చేశాను. దాన్ని అందిపుచ్చుకున్న వారు అత్యధిక తలసరి ఆదాయంతో ఉన్నారు. అలాగే డ్వాక్రా సంఘాలను ప్రారంభించాను. మహిళల్లో సాధికారత తెచ్చే ప్రయత్నం చేశాను. కానీ డ్వాక్రా సంఘాలు ప్రారంభించే నాటికి చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అయినా ఆ సంఘాల ద్వారా వారు అభివృద్ధి చెందారు కానీ... వారు పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారస్తులుగా ఎగదాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోంది. లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తోంది. డ్వాక్రా మహిళలతో ఎంఎస్‌ఎంఈలు స్థాపించేలా అధికారులు డ్వాక్రా మహిళల అభివృద్ధికి కృషి చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## స్టార్‌బక్స్ తరహాలో అరకు కాఫీ.. మిల్లెట్ల అవుట్ లెట్లు

"అరకు కాఫీ-మిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్‌లో అవుట్ లెట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి. ఈమేరకు చర్యలు తీసుకోవాలి. మునగాకుతో ఉత్పత్తులు చేయొచ్చు. మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది.. దీనిపై అధ్యయనం చేయండి. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలున్నాయి. సీవీడ్ కల్చర్ ప్రమోట్ చేద్దాం. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. అన్నింటిని ఇంటిగ్రేట్ చేసుకుని చేయండి. డ్రోన్లను ఎగరేయడం మొదలుకుని ఎగ్‌కార్ట్, ఆక్వాకార్ట్, మిల్లెట్ కార్ట్ వంటివి ప్రయోగత్మాకంగా చేపట్టండి. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలున్నారు. వారిని గుర్తించి.. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. టూరిజం రంగం హోంస్టేలను ఏర్పాటు చేస్తోంది. వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

## మెప్మా- మన మిత్ర యాప్ ఆవిష్కరణ

సమీక్ష అనంతరం మెప్మా- మన మిత్ర యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మెప్మాకు సంబంధించిన 8 రకాల సేవలను యాప్‌లో అందుబాటులో ఉంచారు. మెప్మా చేపట్టే కార్యక్రమాలు, కార్యకలాపాలను వివరిస్తూ రూపొందించిన అవని వార్షిక సంచికను ఆవిష్కరించారు. ప్రగ్న్యా యాప్‌ను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా మెప్మా సభ్యులకు వర్చువల్ ట్రైనింగ్ అందిస్తారు. అలాగే రూ.1.25 కోట్లను బ్యాంక్‌నుంచి రుణంపొంది వ్యాపారం చేస్తున్న మంగళగిరికి చెందిన మహిళను సీఎం అభినందించారు. ఈమేరకు ఆమెకు చెక్కును అందించారు. సమీక్షలో వర్చువల్‌గా మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్.. సెర్ప్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.



## పోలీసుల త్యాగాలే మనకు మార్గదర్శక కాంతి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): పోలీసు సంస్మరణ దినోత్సవాన.. ధైర్యవంతులైన పోలీసు సిబ్బంది అంకితభావం, ధైర్యం, నిస్వార్థ సేవను గౌరవిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "శాంతి, న్యాయాన్ని నిలబెట్టడానికి విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీరులకు నివాళి. వారి త్యాగాలు మార్గదర్శక కాంతిగా ప్రకాశిస్తాయి. పోలీసు దళంలోని ప్రతి సభ్యుడికీ స్ఫూర్తినిస్తాయి. భద్రత లేకుండా పురోగతి ఉండదని మనకు గుర్తు చేస్తాయి. అమరవీరుల ధైర్యం, నిబద్ధత రాష్ట్రాన్ని మరియు దేశాన్ని సురక్షితం గా మరియు భద్రంగా ఉంచుతాయని నమ్ముతున్నా" అని పేర్కొన్నారు.

## సుబ్బానాయుడు మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మృతిపట్ల సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నుంచి సుబ్బానాయుడు క్షేమంగా తిరిగి వస్తారనుకున్నానని, కానీ ఆయన అకాలమృతిని జీర్ణించుకోలేకపోతున్నా మన్నారు. కావలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సుబ్బానాయుడు శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. నిబద్ధత, అంకితభావం కలిగిన నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బానాయుడు మృతి పార్టీకి తీరని లోటుగా అభివర్ణించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. సుబ్బానాయుడు కుటుంబీకులు, బంధువులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సుబ్బానాయుడు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నేడు యూఏఈకి ముఖ్యమంత్రి

- పెట్టుబడుల సాధనకు మూడు రోజుల పర్యటన
- పారిశ్రామికవేత్తలతో రోడ్ షో, తెలుగు డయాస్పొరాకు హాజరు
- విశాఖ సమ్మిట్‌కు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్న సీఎం
- యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ
- మూడు రోజుల్లో 25 సమావేశాల్లో పాల్గొననున్న చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని ఆహ్వానిస్తోంది. ఈమేరకు సింగపూర్ దేశంలో గతంలో పర్యటించిన ముఖ్యమంత్రి బృందం.. ఇప్పుడు యూఏఈకి వెళ్లనుంది. నవంబరు 14, 15 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సీఎం దుబాయ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు. అలాగే పర్యటన చివరి రోజున దుబాయ్‌లో 'ఏపీఎన్నార్టీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ సహా వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను, కంపెనీలను, ప్రభుత్వ ప్రతినిధులను విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ముఖ్యమంత్రి ఆహ్వానించనున్నారు. 22న ఉదయం హైదరాబాద్‌కు 10 గంటలకు చేరుకుని... అక్కడినుంచి నేరుగా దుబాయ్‌కు వెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. దుబాయ్ చేరుకున్న తొలి రోజునుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. సీఎం పర్యటించే మూడు రోజుల్లో వీలైనంతమంది పారిశ్రామికవేత్తలను కలిసేలా యూఏఈ పర్యటన ఉండబోతోంది. ప్రభుత్వ ప్రతినిధులతో 3, పారిశ్రామికవేత్తలతో 14 వన్ టు వన్, రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 సైట్ విజిట్స్, మీడియా ఇంటర్వ్యూలు 2, సీఐఐ పీఎస్ రోడ్ షో 1, తెలుగు డయాస్పోరా 1 సహా మొత్తం మూడు రోజులపాటు 25 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇక ప్రతి రోజూ ఐదారు సమావేశాలుండేలా ముఖ్యమంత్రి యూఏఈ పర్యటన ఉండబోతోంది.

### తొలిరోజు పర్యటనిలా...

తొలిరోజు పర్యటనలో భాగంగా 22న ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. వీరితో వన్ టు వన్ సమావేశాలు నిర్వహిస్తారు. వీరితో జరిపే వేర్వేరు భేటీల్లో ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్‌వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. తొలి రోజు పర్యటనలో ముఖ్యమంత్రి బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. మ్యూజియం సందర్శనలో భాగంగా జర్నీ టూ 2071 థీమ్‌తో ఉండే స్పేస్ ట్రావెల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సీఎం పరిశీలిస్తారు. అలాగే ఇదే మ్యూజియంలో ఏర్పాటు చేసిన భవిష్యత్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే అంశంపైనా సీఎం అధ్యయనం చేయనున్నారు. ఇక రాత్రికి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించిన రోడ్ షోకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ రోడ్ షోలో పాల్గొని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. అలాగే విశాఖలో వచ్చే నెల 14, 15 తేదీల్లో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించనున్నారు. చంద్రబాబుతోపాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడిబి సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి దుబాయ్ పర్యటనలో పాల్గొననున్నారు.



ఆర్టీజీఎస్‌లో ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, సంక్షేమ పథకాలపై సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

# యూజర్ ఫ్రెండ్లీగా పౌరసేవలు

- ప్రభుత్వ శాఖల సమాచారం కోసం అందుబాటులోకి ఏపీ సెర్చ్ బార్
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సమర్ధంగా ప్రజల్లోకి వెళ్లేలా చూడాలన్నారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాలపై చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలు అందాలని, దీనికోసం టెక్నాలజీ సాయాన్ని తీసుకోవాలని సూచించారు. సమర్ధంగా పౌరసేవలు అందినప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతుందన్నారు. ప్రజలనుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలటిక్స్‌తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్ కూడా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. వీటితోపాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సుకు ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్నీ బేరీజు వేస్తామని సీఎం తెలిపారు. తద్వారా ఏస్థాయిలో ఎక్కువ ఫైళ్లు ఉండిపోతున్నాయన్న వివరాలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక సహా వివిధ సేవలు అందిస్తున్న వెబ్‌సైట్లు, యాప్‌లు ప్రజలకు సులభంగా సేవలందించేలా తీర్చిదిద్దాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని డేటా లేక్ ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు రకాలుగా సేకరిస్తున్న సమాచారాన్ని సమర్ధంగా వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని తగ్గించాల్సి ఉందని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీవల్ల వచ్చే ప్రయోజనంతోపాటు డేటా విశ్లేషణ ద్వారా ఫలితాలను అంచనా వేయాలని సీఎం సూచించారు.

ఏపీలో ఇప్పటి వరకూ 2.10 లక్షల గంటలమేర డ్రోన్ల వినియోగం జరిగిందని... 77 శాతంమేర వ్యవసాయ అవసరాలకు వినియోగించిన రీత్యా రైతులకు ఎంతమేర వ్యయం తగ్గింది.. అధిక పురుగుమందుల వినియోగం ఏమేరకు తగ్గించారన్న విషయాన్ని కూడా అంచనా వేయాలన్నారు. నేరాల నియంత్రణ, విచారణల్లో సీసీ కెమెరాల వినియోగం ఎంతమేర జరుగుతుందన్న అంశంపైనా సీఎం ఆరా తీశారు. అవేర్‌వంటి సాంకేతికత వ్యవస్థ ద్వారా ప్రకృతి విపత్తులతోపాటు వివిధ అంశాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వంలోని ఏ శాఖ సమాచారమైనా ప్రజలు తెలుసుకునేందుకు ఏపీ సెర్చ్ బార్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు.

## బాణా సంచా తయారీ కేంద్రంలో

# పేలుడు ఘటనపై ప్రభుత్వానికి నివేదిక

- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణాసంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్‌కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణాసంచా తయారీ కేంద్రంతోపాటు పేలుడు పదార్థాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకేచోట 14మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో పేలుడు సంభవించిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకుందని స్పష్టం



చేశారు. తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు.

### కంట్రోల్ రూమ్ ద్వారా బాణాసంచా తయారీపై పర్యవేక్షణ

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణా సంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చేముందు.. తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణాసంచా తయారీలో వినియోగించే పదార్థాల కొనుగోలు, తయారీ వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ప్రకారంలేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని.. అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షకు హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సుందర్ పిచాయ్ ఎంచుకున్నది భారత్‌ను!

- గూగుల్ వస్తోంది మన దేశానికే కదా అనే అర్థంలో ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్
- విశాఖలకు గూగుల్‌పై తమిళనాడులో రచ్చ
- అధికార, ప్రతిపక్షాల మాటల యుద్ధం
- సోషల్ మీడియాలో స్పందించిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏపీలోని విశాఖలో ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో తమిళనాడులో రచ్చ జరుగుతోంది. ఈ విషయం తమిళనాడు




శాసనసభలోనూ చర్చకు వచ్చింది. తమిళనాడుకి చెందిన సుందర్ పిచాయ్ సీఈవోగా ఉన్న గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని ప్రతిపక్ష ఏఐడీఎంకే నేత ఒకరు ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఆయన భారత్‌ను ఎంచుకున్నారు' అని పోస్టు చేశారు. గూగుల్ ఏఐ హబ్ అంశాన్ని డీఎంకే, ఏఐఏడీఎంకే రాజకీయం చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారంటూ రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించవద్దంటూ పరోక్షంగా హితవు పలికారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడంపై డీఎంకే. ఏఐడీఎంకే మాటల యుద్ధం క్లిప్పింగ్స్‌ను కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ప్రత్యేక కోర్టు ద్వారా లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణ

- విచారణ వేగవంతం చేయండి..
- నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు
- బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన

అమరావతి (చైతన్య రథం): కందుకూరులో ఇటీవల హత్యకు గురైన లక్ష్మీనాయుడు కేసును ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాల యంలో హెూంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీనాయుడు హత్యను సీఎం తీవ్రంగాఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయ మని వ్యాఖ్యానించారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలిచ్చారు.

**రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల భూమి**

లక్ష్మీనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితోపాటు దాడిలో గాయపడిన వారికీ ప్రభుత్వం సాయం ప్రకటించింది. లక్ష్మీనాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీనాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాటిజ్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడిన పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతోపాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు కూడా రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాలపట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## ఈ వెలుగులు శాశ్వతం కావాలి: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): చీకట్లను తరుముతూ రాష్ట్రమంతా పరుచుకున్న వెలుగులు శాశ్వతం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. సోమవరం ఉండవల్లిలోని నివాసంలో సతీమణి భువనేశ్వరి, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండగ జరుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలకు పండుగ ఆకాంక్షలను చెబుతూ ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. "పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగం. ముఖ్యంగా తెలుగు ప్రజలు పండుగలను అత్యంత ఘనంగా, సంబరంగా చేసుకుంటారు. ప్రతి పండుగకు ఒక నేపథ్యముంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటాం. చీకట్లను తరిమేసి వెలుగులు పంచే దీపావళి పండుగను ఉండవల్లి నివాసంలో



కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలని... దీపావళి వెలుగులు శాశ్వతం అవ్వాలని... ప్రజలకు ప్రతి రోజూ పండుగ కావాలని దేవుడిని ప్రార్థించాను.

రాష్ట్రాన్ని ప్రగతి వెలుగులతో నింపేందుకు చేస్తోన్న ప్రయత్నానికి దేవుని ఆశీస్సులు, ప్రజల సహకారం కోరుకుంటూ అందరికీ మరో సారి దీపావళి శుభాకాంక్షలు" అని చంద్రబాబు పేర్కొన్నారు.



**చిన్న పిల్లల మధ్య పండుగ ఆనందం**

ఉండవల్లి గ్రామంలోని చిగురు చిల్డ్రన్స్ హెూంలో పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. అక్కడున్న పిల్లలకు టపాసులు, స్వీట్లు పంచారు. అంతేకాదు, చిన్న పిల్లలతో కలిసి టపాసులు కాల్చారు. అనంతరం వారికి భోజనం వడ్డించారు. పిల్లలతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. 90మంది ఉండే చిల్డ్రన్స్ హెూంలో దాదాపు గంటపాటు భువనేశ్వరి పిల్లలతో గడిపి దీపావళిని ఆనందంగా జరుపుకున్నారు.

# ఐటీ విప్లవ పితామహుడు చంద్రబాబు!

సాంకేతికతతో శతాబ్ద దార్శనికుడు చంద్రబాబు. ఆయన పాలనలోనే ఈ-గవర్నెన్స్, డిజిటల్ పాలనా విధానాలు, ఐటీ విద్య విస్తరణకు పునాదులు బడ్డాయి. ఆయన చూపిన దారే ఆంధ్ర ప్రదేశ్ ఆధునికతకు నాంది అయింది. కంప్యూటరే భవిష్యత్తు అంటే అందరూ నవ్విన రోజులలో ఆ భవిష్యత్తును విశ్వాసంగా మార్చిన వ్యక్తి చంద్రబాబే. కంప్యూటరే భవిష్యత్ అని ముందుగానే ఊహించి ఆ భవిష్యత్తుకు బాటలు వేశారు. విజన్ ఉన్న నాయ కుడు దేశాన్ని మార్చగలడు అన్న నమ్మకాన్ని ఆయన తన కార్యాచరణతో నిరూపించారు. దేశానికి కంప్యూటర్ అనే పదం పరిచయం అవుతున్న రోజులలోనే ఐటీ విప్లవ విత్తనం నాటారు. ఆనాటి ఐటీ విప్లవం నుంచి నేటి గూగుల్ డేటా సెంటర్ వరకు ఆయన విజన్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఇన్ఫర్మేషన్ టెక్నాల జీ భవిష్యత్తు అని ప్రకటించి, హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మలి చారు. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఒరాకిల్ వంటి ప్రపంచ దిగ్గజాలను ఆకర్షించి, భారతదేశం టెక్ మ్యాప్‌లో స్థానం సంపాదించేందుకు పునాది వేశారు. ఆయన ప్రవేశపెట్టిన విజన్ 2020 డాక్యుమెంట్ లోనే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ స్వప్నం స్పష్టంగా కనబడింది. చంద్రబాబు నాటిన ఐటీ విత్తనం వల్లే నేడు లక్షలాది తెలుగు యువత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీల్లో పనిచేస్తున్నారు. నాడు ఆయన నాటిన ఐటీ విత్తనం నేడు లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా మారింది. ఆయన దార్శనికత వల్లే భారతీయ ఐటీ నిపుణుల్లో నలుగురిలో ఒకరు తెలుగు వ్యక్తి ఉన్నారని చెబుతారు. ప్రపంచాన్ని ఆకర్షించిన హైటెక్ సిటీ ఆలోచన ఆయనదే. మైక్రో సాఫ్ట్ సీఈఓ బిల్‌గేట్స్‌ను భారత్‌కు ఆహ్వానించి, టెక్నాలజీ పెట్టుబ డులకు ద్వారాలు తెరిచారు. ఆ సమయంలో ఎవరికీ ఐటి అనే పదం అర్థం కాకపోయినా భవిష్యత్ కంప్యూటర్‌తోనే ఉందని నమ్మి ముందుకు నడిచారు ఆయన. టెక్నాలజీతో పరిపాలన, వ్యవసా యం, విద్యా వ్యవస్థలన్నీ మలుపు తిరుగుతాయి అనే ఆయన ఆలోచన అప్పట్లో కలగా కనిపించినా నేడు అవి వాస్తవ రూపం దాల్చాయి.

ఒకప్పుడు హైటెక్ అన్నా, హైటెక్ సిటీ అన్నా ఎవరికీ అర్థం కాలేదు. హైటెక్ సిటీ అంటే అదొక పెద్ద బిల్డింగ్ మాత్ర ౕమే అనుకున్నారు. నిజంగా ఆరోజు అదే తెలుగు వారి చరిత్రను మలుపు తిప్పింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ పాలసీలు, హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటి ప్రాజెక్టులు హైద రాబాదును ప్రపంచ స్థాయి ఐటీ కేంద్రంగా నిలబెట్టాయి. ఆయన దూరదృష్టి, ధైర్య నిర్ణయాలు, ఆవిష్కరణాత్మక పాలన వల్ల లక్షలాది యువతకు ఉపాధి లభించింది. 1996కు పూర్వం ఐటీ ఎగుమ తులు 5 వేల కోట్లు మాత్రమే ఉండగా, 2023-24లో సైబరాబా ద్ నుంచి 2.70 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగినట్లు సమా చారం. ఆరోజు చంద్రబాబు సృష్టించిన ఐటీ విప్లవం మారుమూల గ్రామాల్లోని రైతు బిడ్డలను సైతం విదేశీ విమానాలను ఎక్కించిం ది. దేశంలో ఏ రాజకీయ నాయకుడు యువతకు ఇంతటి ఉజ్వల భవితకు పునాది వేయలేదు. అది ఒక్క చంద్రబాబుకే సాధ్యమైంది. ప్రజా హితానికి సంభంధించి రేపటి ఆలోచన ఏదైనా నిన్ననే స్వప్నించి తెల్లవారే అంది పుచ్చుకొనే దార్శనికుడు చంద్ర బాబు. ఐఎస్‌బీ మొదలుకొని ఎన్నో సంస్థలను ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించిన చాతుర్యం ఆయనది. ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలినీ యంగా ప్రసిద్ధి పొందిన ఖ్యాతి చంద్రబాబుది. బెంగుళూరు, ముంబైతో పోటీపడి ఐటీ రంగాన్ని ఆకర్షించడం ఆయనకే సాధ్యమైంది. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధి వల్ల రియల్ ఎస్టేట్ రంగం, ఇన్సురెన్స్ రంగం పర్యాటక రంగం, స్టార్ హెూటల్స్, అనేక వ్యాపారాలు, రవాణా, ఉపాధి వంటి అనేక రంగాలు అభివృద్ధి చెందాయి. అలాగే క్వాంటం వ్యాలీ అనేది భారతదేశంలో క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ, పరిశోధనలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్ట్. ఇది అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో ఏర్పాటు చెయ్యబోతున్నారు. భారతదేశపు మొట్ట మొదటి క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ హబ్. 2026 జనవరి 1న ప్రారంభించనున్నారు. రూ.6,000 కోట్లతో జాతీయ క్వాంటం మిషన్ ద్వారా భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా మార్చే లక్ష్యం గా అమరావతిలో టెక్ పార్క్ నిర్మిస్తున్నారు. ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ టూ-156-క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ దేశంలోనే అతి పెద్ద క్వాంటం కంప్యూటర్. ఏఐ, ఐటీ, ఫార్మా, నిర్మాణ రంగ సంస్థలు, స్టార్టప్స్, పరిశోధన కేంద్రాలు, డేటా సెంటర్లు, హైటెక్ ల్యాబ్స్ నిర్మించబడనున్నాయి.

ఇప్పుడు విశాఖలో గూగుల్ గిగావాట్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నది చంద్రబాబు ప్రభుత్వం. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కూడిన ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి 1.88 లక్షల ఉద్యోగాలు, ఏఐ ఆధారిత అవకాశాలను తెనున్నట్లు సమాచారం. విశాఖపట్నంలో ఏర్పడబోతున్న ప్రతిష్టాత్మ క గూగుల్ డేటా సెంటర్ చంద్రబాబు చూపిన మార్గానికి ప్రతి ఫలం. ఆయన వేసిన ఐటీ పునాది మీదే ఈ ఆధునిక గూగుల్ డేటా సెంటర్ నిలబడుతోంది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమై న టెక్ కంపెనీ అయిన గూగుల్ విశాఖలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకువచ్చింది అంటే ఆంధ్రప్రదేశ్ టెక్ మౌలిక వసతులపై ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం అని చెప్పాలి. ఈ ప్రాజెక్ట్ ద్వారా వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. క్లౌడ్ కంప్యూటింగ్, డేటా భద్రత, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కొత్తపెట్టుబడులు ఆకర్షించబోతున్నాయి. విశాఖ ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు పునాది వేసిన వ్యక్తి చంద్రబాబే. ఐటీ విప్లవాన్ని ప్రారంభించిన ఆయన కల..ఇప్పుడు విశాఖలో సాకారమవుతోంది. ఐటీ నుంచి ఏఐ వరకు సాగే ఆయన కార్యసాధన, తెలివితేటలకు, పట్టుదలకు నిదర్శనం. భవిష్యత్‌ని నిర్మించే వాడే నాయకుడని, భవిష్యత్‌ని అంధకారం చేసేవారు ఎప్పటికీ నాయకుడు కాలేరు. భవిష్యత్‌ని నిర్మించాలంటే దూరదృష్టి, సంకల్పం, పట్టుదల, తెగువ ఉండాలి. అహెూరాత్రులు కష్టపడాలి. అధికారాన్ని అభివృద్ధి కోసం ఉపయో గించాలని ఆయన ఆకాంక్ష. నేడు గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంపై విమర్శలు చేస్తున్న వారు హైటెక్ సిటీ భవనాన్ని నిర్మించినప్పుడు కూడా ఇప్పటి లాగే విమర్శలు చేశారు. ఆయనను విమర్శిస్తున్న వారికి అయన విజన్ అర్థం కాదు. భావితరాల భవిష్యత్ గురించి ఆలోచిస్తూ కూడా ఆయన విమర్శలు ఎదు ర్కొంటు న్నారు. అధికారం ఎందుకు అంటే అభివృద్ధి కోసమే అని చంద్రబాబు నమ్ముతారు. అధికారం ఎందుకు అంటే దోచు కోవడానికి అని జగన్‌రెడ్డి నమ్ముతారు.

నేడు ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్.. తండ్రి మార్గంలోనే ఆధునికత వైపు పయనిస్తున్నారు. డిజిటల్ ఆంధ్ర 2.0 రూపంలో లోకేష్ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నారు. గూగుల్ వంటి సంస్థలతో కలసి సాంకేతిక భాగస్వామ్యాలు ఏర్పాటు చేయడం, ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్స్ హబ్‌గా మలచడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. విశాఖలో సాకారమవుతున్న గూగుల్ డేటా సెంటర్ ద్వారా వేలాది ఉద్యోగాలు, వందల కోట్ల పెట్టుబడు లు, అత్యాధునిక మౌలిక వసతులు రాష్ట్రానికి రాబోతున్నాయి. డేటా ప్రాసెసింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విశాఖ దక్షిణ భారత సిలికాన్ హబ్ గా ఎదగనున్నది.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూపకల్పన ఈ తరం నాయకుడైన లోకేష్ కృషికి ప్రతిఫలం. విశాఖలో వెలిగిన గూగుల్ దీపం కేవలం ఒక డేటా సెంటర్ కాదు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కొత్త వెలుగు. గూగుల్ అనే అంతర్జాతీయ మహా సంస్థ తన అత్యంత ప్రతిష్టాత్మక మైన ఏఐ సెంటర్‌ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం యాదృచ్ఛికం కాదు. అది దూరదృష్టి ఉన్న నాయ కత్వ ఫలితం. ఏఐ వేగంగా విస్తరిస్తున్న సందర్భంలో ఆంధ్రప్ర దేశ్ చరిత్రలో అంతర్జాతీయ కంపెనీలు విశాఖ వైపు చూస్తున్నా యి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పటంలో సువర్ణాక్షరాలతో నిలిచిపో నున్నది. యువ నాయకుడిగా లోకేష్ సాంకేతిక దృష్టి కలిగిన ఆలోచనలతో డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా వివిధ దేశాల్లో పర్యటిస్తూ ప్రపంచ ఐటీ దిగ్గజాలు, పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరుపుతూ నవంబర్ 14-15 తేదీలలో విశా ఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తు న్నారు.

- నీరుకొండ ప్రసాద్

# ఏపీ వర్సిటీలతో జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు



- యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ వినతి
- స్టెమ్, ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీపై నైపుణ్యాభివృద్ధికి సహకరించాలి
- రెన్యువబుల్ ఎనర్జీ పరిశోధనలపై ఏపీ వర్సిటీలతో కలిసి పనిచేయండి
- యూనివర్శిటీని సందర్శించిన మంత్రి లోకేష్
- అధునాతన బోధనా పద్ధతులపై సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, పరిశోధకులతో భేటీ

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఏపీ యూనివర్శిటీలతో కలిసి జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు ప్రారంభించాలని ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత యూని వర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (UNSW) ప్రతినిధులను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఆ దేశంలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్ సోమవారం సిడ్నీ రాండ్విక్‌లోని UNSWను సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.అధునాతన బోధనా పద్ధతులు, టీచర్ ట్రైనింగ్, రెన్యూవబుల్ ఎనర్జీపై సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, పరిశోధకులతో మంత్రి లోకేష్ చర్చించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల తో కలిసి జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి పథకాలను ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా STEM, కృత్రిమ మేధస్సు (ఏఐ), రెన్యూవబుల్ రంగాలపై దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్ యువతకు అధునాతన టెక్నాలజీలలో శిక్షణ ఇచ్చే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించండి. ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థిరమైన వ్యవసాయం,నీటి నిర్వహణ అంశాల్లో ఏపీ వర్సిటీలతో కలిసి సంయుక్త పరిశోధనలు చేపట్టాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

### ఆవిష్కరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి

సోలార్, విండ్ పవర్ టెక్నాలజీలలో UNSW నైపుణ్యాన్ని వినియోగిస్తూ పునరుత్పాదక శక్తి పరిశోధనల్లో ఏపీ వర్సిటీలతో కలిసి భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక స్టార్టప్స్‌ను ప్రోత్సహించడానికి UNSW లోని మైఖేల్ క్రౌచ్ ఇన్నోవేషన్ సెంటర్ మద్దతుతో ఆవిష్కరణ కేంద్రాలను నెలకొల్పండి. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ, తయారీ రంగాలతో భాగస్వామ్యం వహించి, సంయుక్త పరిశోధన, అభివృద్ధి (R&D), సాంకేతిక మార్పిడి కార్యక్రమాలను బలోపేతం చేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవలను సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు టెలీ మెడిసిన్ ప్రజారోగ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్ వైద్య సంస్థలతో కలిసి అంటువ్యాధులు, మెటర్నల్ హెల్త్‌పై సంయుక్త పరిశోధనలు చేపట్టండి. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, స్థిరమైన పట్టణ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయండి. సమర్థవంతమైన, డేటా ఆధారిత పరిపాలన, పబ్లిక్ పాలసీలపై యుఎన్ఎస్‌డబ్ల్యూ నైపుణ్యాన్ని ఏపీ ప్రభుత్వంతో కలిసి పంచుకోవాలని యూనివర్సిటీ ప్రతినిధులను మంత్రి లోకేష్ కోరారు.


### ఆస్ట్రేలియాలో అతిపెద్ద యూనివర్శిటీ

ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... 1949లో సిడ్నీలో న్యూ సౌత్ వేల్ యూనివర్సిటీ టెక్నాలజీ పేరుతోప్రారంభమైన యూని వర్సిటీ...1958 నాటికి లీడింగ్ రీసెర్చి యూనివర్సిటీగా అవతరించి యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ (UNSW)గా రూపాంతరం చెందిందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా టాప్-50 యూనివర్సిటీల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న యూని వర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ (UNSW) గత ఏడాది క్యూఎస్ 45 వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం యూని వర్సిటీలో ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాల నుంచి 64వేల మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తుండగా, 7వేలమంది అధ్యాపకులు పనిచేస్తు న్నారు.ప్రస్తుతం ఆస్ట్రేలియాలో అతిపెద్ద యూనివర్సిటీ గా విద్య, పరిశోధన రంగాల్లో సేవలందిస్తోందని తెలిపారు.

తమ యూనివర్సిటీ పరిశోధకులు మొదటి సౌరశక్తితో నడిచే కారు (1987), అధునాతన క్వాంటం కంప్యూటింగ్, HIV/AIDS పరిశోధనలతోపాటు ప్రాణాలను రక్షించే పలు వైద్య చికిత్సలను అభివృద్ధి చేశారు. ఖచీూఔ నుంచి ఇప్పటివరకు 300కి పైగా స్టార్టప్‌లు ప్రారంభం కాగా, ఇన్నోవేషన్ ప్రాజెక్టుల కోసం 1 బిలియన్ డాలర్లకు పైగా నిధులను సేకరించాం. 2050 నాటికి నెట్ జీరో ఉద్గారాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, ప్రజారోగ్యం, సామాజిక అసమానతల నిర్మూలనకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నామని వివరించారు.

### ఏటా 3 వేల మంది భారతీయ విద్యార్థులు

భారత్‌లో జాయింట్ రీసెర్చ్, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల కోసం ఐఐటీ బాంబే, ఢిల్లీ, మద్రాసు యూనివర్సిటీలకు సహకారం అందిస్తున్నాం. ఫ్యూచర్ ఆఫ్ చేంజ్ స్కాలర్ షిప్ కింద 75శాతం ట్యూషన్ ఫీజు స్కాలర్ షిప్ కోసం ఏటా 3 వేల మంది భారతీయ విద్యార్థులు మా వద్ద నమోదు చేసుకుంటున్నారు. UNSW ప్రపంచ-ప్రముఖ స్కూల్ ఆఫ్ ఫోటోవోల్టాయిక్ రెన్యువబుల్ ఎనర్జీ ఇంజనీరింగ్‌ను ఉపయోగించుకుని భారతీయ సంస్థలతో సౌరశక్తి ప్రాజెక్టులపై భాగస్వామ్యం కలిగి ఉంది. ప్రజారోగ్యం, అంటువ్యాధులు, ప్రసూతి ఆరోగ్యంపై ఎయిమ్స్‌కు సహకారం అందిస్తున్నాం. బెంగళూరు, హైదరాబాద్‌ల వంటి భారత టెక్ హబ్‌ల్లో ఏఐ అండ్ ఎంఎల్ ప్రాజెక్టుల్లో ప్రస్తుతం తమ యూనివర్సిటీ నిమగ్నమైనట్లు UNSW ప్రతినిధులు తెలిపారు.




## పారిశ్రామిక పెట్టుబడులకు

# ఏపీలో అనుకూల విధానాలు



- విజనరీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకండి
- ఆస్ట్రేలియా బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లతో భేటీలో మంత్రి లోకేష్ వినతి

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో శరవేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్ సోమవారం సిడ్నీ నగరంలో హెచ్ఎస్‌బీసీ బ్యాంక్ సీఈవో ఆంటోనీ షా నేతృత్వంలోని సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ...విజనరీ సీఎం చంద్రబాబునాయుడు పెట్టుబడిదారులకు ఊతమిచ్చే పారిశ్రామిక విధానాలను ప్రకటించారని, దీంతో కేవలం 16 నెలల్లోనే ఏపీకి రూ.10లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 1,051కి.మీ.ల సువిశాల తీరప్రాంతంతోపాటు రోడ్లు, అధునాతన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

### విశాఖ సదస్సుకు రావాలి

ఒకసారి ఆంధ్రప్రదేశ్‌తో ఎంవోయూ చేసుకున్నాక ఆ పరిశ్రమను తమదిగా భావించి అవసరమైన అన్ని అనుమతులు, ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేష్ తెలిపారు. ఆంధ్రపదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం భారీ పెట్టుబడులతో డేటా సిటీగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఏపీలో నెలకొన్న పరిశ్రమల అనుకూల వాతావరణం, అమలుచేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను తెలుసుకునేందుకు వచ్చే నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్‌కు రావాల్సిందిగా పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఈ భేటీలో అమెజాన్ పబ్లిక్ పాలసీ (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆగ్నేయాసియా) డైరెక్టర్ మైఖేల్ కూలే, సిస్కో వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ ఎక్స్ పీరియన్స్ - ఆస్ట్రేలియా, న్యూజిలాండ్) జెట్టి మురళి, రిచర్డ్ వాట్సన్ (ఎర్నెస్ట్ అండ్ యంగ్ ప్రధాన భాగస్వామి), గ్రెయిన్ కార్ప్ సీఈవో రాబర్ట్ స్పర్వే, హెచ్‌సీఎల్ టెక్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ గీతేష్ అగర్వాల్, జై పటేల్ (హెడ్, కేపీఎంజీ ఇండియా బిజినెస్ ప్రాక్టీస్), మాస్టర్ కార్డ్ వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ అండ్ గవర్నమెంట్ రిలేషన్స్) టాన్యా స్టోయానాఫ్, ది యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ అండ్ గవర్నమెంట్ రిలేషన్స్) ముత్తుపాండ్యన్ అశోక్‌కుమార్, యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ డిప్యూటీ డీన్ (రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్) ప్రొఫెసర్ మైఖేల్ బ్లూమెన్ స్టీ, తదితరులు పాల్గొన్నారు.

## మాలేపాటి మృతి పార్టీకి తీరనిలోటు

**- మంత్రి లోకేష్ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీలో అంచలంచెలుగా ఎదిగిన సుబ్బానాయుడు కావలి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా పనిచేశారన్నారు. పార్టీ పటిష్టత కోసం, ప్రజల అభ్యున్నతి కోసం ఆయన విశేషంగా కృషి చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. సుబ్బానాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నైపుణ్య శిక్షణ కోసం కలిసి పనిచేద్దాం

- ఆస్ట్రేలియా స్కిల్, ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గైల్స్‌తో భేటీలో మంత్రి లోకేష్ వినతి
- టాఫే ఎన్ఎస్‌డబ్ల్యూ అల్టిమో క్యాంపస్‌ను సందర్శించిన మంత్రి

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): నైపుణ్య శిక్షణ కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆస్ట్రేలియాలో అతిపెద్ద ప్రభుత్వ వృత్తివిద్య, శిక్షణ సంస్థ TAFE NSW (టెక్నికల్ అండ్ ఫర్దర్ ఎడ్యుకేషన్ - న్యూ సౌత్ వేల్స్) ప్రతినిధులను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. TAFE NSW అల్టిమో క్యాంపస్ (సిడ్నీ)ను మంత్రి లోకేష్ సోమవారం సందర్శించారు. TAFE NSW అల్టిమో క్యాంపస్‌లో మేనేజింగ్ డైరెక్టర్ క్లో రీడ్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ జేమ్స్ ఫ్లనాగన్, గ్లోబల్ ఎంగేజ్ మెంట్ సీనియర్ మేనేజర్ యువాన్ పెంగ్, రిక్రూట్ మెంట్ సీనియర్ మేనేజర్ జెర్రీ సైడెన్, టూర్ టీమ్ ప్రతినిధి రజియా అహ్మదీ, ఇంటర్నేషనల్ సపోర్ట్ ఆఫీసర్ యాష్ ట్రీక్, స్కిల్ అండ్ ట్రైనింగ్ మంత్రిత్వశాఖ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఎమిలియా హచిన్సన్, తదితరులు మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆస్ట్రేలియా స్కిల్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గైల్స్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.



### వృత్తి నైపుణ్యాల పెంపులో కీలకపాత్ర

ఈ సదర్భంగా ఆండ్రూ గైల్స్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శిక్షణ, పరిశ్రమ-అకడమిక్ సహకార వ్యవస్థలో TAFE NSW కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ క్యాంపస్ సెంట్రల్ స్టేషన్, యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (UTS), సిడ్నీ యూనివర్సిటీ, ABC, చైనాటౌన్, సీబీడీ వంటి ప్రముఖ ప్రదేశాలతో అనుసంధానమై ఉంది. గ్రంథాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రత్యేక స్టూడియోలు, విద్యార్థుల విశ్రాంతి కేంద్రాలు వంటి ఆధునిక సౌకర్యాలను కలిగి ఉండి, ప్రాక్టికల్ వృత్తి శిక్షణను ఈ క్యాంపస్ అందిస్తుంది. TAFE NSW ప్రపంచవ్యాప్త భాగస్వామ్యాలను చురుకుగా కొనసాగిస్తూ, పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించడంలో, అలాగే ప్రత్యేక ప్రోగ్రామ్‌ల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యాలను ప్రోత్సహించడంలో ముందంజలో ఉందని ఆండ్రూ గైల్స్ తెలిపారు.

### స్కిల్ హబ్ ఏర్పాటు చేయండి

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాధాన్యతా రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను స్థాపించేందుకు APEDB/APSSDCలతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్లలో TAFE NSW స్కిల్ హబ్ లేదా ఇంటర్నేషనల్ క్యాంపస్ స్థాపన అవకాశాలను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐటీఐలు, నైపుణ్య శిక్షణ సంస్థల కోసం పాఠ్యప్రణాళిక రూపకల్పన, ఉపాధ్యాయ శిక్షణ కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలు, TAFE NSW మధ్య స్టూడెంట్ ఎక్స్ఛేంజి, క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ మార్గాలను అన్వేషించండి. విశాఖలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025కు హాజరుకండి. DFAT ప్రత్యేక సందర్శకుల కార్యక్రమం (Special Visitors Program)లో ఆంధ్రప్రదేశ్ స్కిల్ లీడర్స్‌ను చేర్చాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

### ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి

అదేవిధంగా ఐటీ, హాస్పిటాలిటీ, హెల్త్‌కేర్, నిర్మాణ రంగాల వంటి అధిక డిమాండ్ ఉన్న విభాగాల్లో వృత్తి ప్రాధాన్య శిక్షణా కార్యక్రమాలను రూపొందించి అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్థానిక సంస్థలతో భాగస్వామ్యం వహించండి. బోధన పద్ధతులను మెరుగుపరచడం, వృత్తి విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో అనుసంధానించేందుకు స్థానిక ఉపాధ్యాయుల కోసం వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించండి. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు స్థానికంగా TAFE NSW అర్హతలను సంపాదించడానికి, తద్వారా ఆస్ట్రేలియాలో మరింత ఉన్నత విద్య లేదా ఉపాధి అవకాశాలను పొందగల మార్గాలను చూపించండి. హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో TAFE NSW నైపుణ్యాన్ని ఉపయోగించి, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, హాస్పిటాలిటీ రంగాల్లో విద్యార్థులు, నిపుణులకు శిక్షణ ఇవ్వండి. విద్యార్థుల కోసం శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవ కాశాలను కల్పించేందుకు TAFE NSW, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రైవేట్ రంగ పరిశ్రమల మధ్య భాగ స్వామ్యాల ఏర్పాటుకు చొరవ చూపండి. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తూ, మహిళల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి, లింగ సమానత్వం,ఆర్థిక సాధికారతను ప్రోత్సహించే కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి లోకేష్ కోరారు.




# ఏపీ సీఫుడ్ పరిశ్రమకు అండగా నిలవండి



- ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి
- ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు కలిసి పనిచేయండి
- సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులతో భేటీలో మంత్రి లోకేష్ వినతి

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఏపీ ఆక్వా రంగంతో కలిసి పనిచేయాలని సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (SIA) ప్రతినిధులను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్ మంగళవారం SIA సంస్థ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఏ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో సిడ్నీ సమీపాన పారమట్టాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా సీఈవో వెరోనికా పాపకోస్టా మాట్లాడుతూ... 2017 నుండి ప్రారంభమైన SIAలో ఆస్ట్రేలియాలోని వైల్డ్ క్యాచ్, ఆక్వాకల్చర్, సీఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన 30వేలకు పైగా వ్యాపారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తమ సంస్థ ప్రతి ఏటా ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు 3.5 బిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల విలువైన వాటాను అందిస్తోందని చెప్పారు. బయో సెక్యూరిటీ, ఎగుమతి పనితీరును మెరుగుపరచేందుకు ప్రభుత్వ, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

### నైపుణ్యాన్ని పంచుకోండి

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో భారత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. దేశం మొత్తమ్మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీ 60శాతానికి పైగా వాటా కలిగి ఉంది, 2024-25లో 7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేలకోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు భారత్ నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఆంధ్రప్రదేశ్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతిదారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఏపీ ఆక్వా పరిశ్రమదారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోండి. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి. సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



చైతన్యరథం

# ఏపీలో సమర్థ నాయకత్వం

- అపార అనుభవం సీఎం చంద్రబాబు సొంతం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు పోటీపడితేనే భారత్ గెలుస్తుంది
- ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- ట్రిలియన్ డాలర్ ఎకానమీగా విశాఖను తీర్చిదిద్దుతాం
- విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సుకు తరలిరావాలి
- సిడ్నీలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి



సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు తరలివచ్చి రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలని పారిశ్రామికవేత్తలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్ సోమవారం ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (AIBC) ప్రతినిధులతో సిడ్నీలోని న్యూసౌత్ వేల్స్ పార్లమెంట్ ఆవరణలో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడకు తనను ఆహ్వానించినందుకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా స్కిల్ అండ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆండ్రూ ఎక్కువ సమయం నాతోపాటే ప్రయాణించి అనేక అంశాలను వివరించారు. ఇందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏపీలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మీకు మూడు కారణాలు చెబుతాను. మొదటిది ఏపీలో అనుభవం కలిగిన సమర్థ నాయకత్వం ఉంది. చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన 75 ఏళ్ల యువకుడు. ఈ సారి గెలిచిన ఎమ్మెల్యేల్లో 50 శాతం మంది యువకులు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17మంది కొత్తవారు ఉన్నారు. మేమంతా కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. హైదరాబాద్ ఈ రోజు ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం చంద్రబాబునాయుడు. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను పునర్ నిర్మించేందు కు ప్రజలు అవకాశం ఇచ్చారని మంత్రి లోకేష్ అన్నారు.

## 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

రెండో కారణం స్పీడ్ ఆప్ డూయింగ్ బిజినెస్. ఇందుకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. మీలో చాలామందికి గూగుల్ ప్రకటన తెలిసే ఉంటుంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వచ్చింది. ఇది కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. గ్రీన్ ఫీల్డ్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కూడా విశాఖకు రాబోతోంది. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ఎదురుచూస్తున్నాం. ఆస్ట్రేలియాలో కూడా కొంతమంది డేటా సెంటర్ డెవలపర్లను కలిశాను. వారిని విశాఖకు ఆహ్వానించాను. ఈ ప్రాజెక్ట్‌ను 13 నెలల్లో పూర్తి చేశాం. గూగుల్‌తో అంగీకరించిన సమయం కంటే కేవలం ఒక నెల ఎక్కువ. ఏపీతో కలిసి పనిచేయాలని ఒకసారి నిర్ణయించాక అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్‌గా భావిస్తాం. మొదట ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేస్తాం. రోజూ సదరు ప్రాజెక్ట్‌ల గురించి సమీక్షిస్తాం. ఇప్పుడు 25వాట్సాప్ గ్రూప్‌లు ఉన్నాయి. నా కార్యాలయం నుంచి అప్ డేట్స్ వెళ్తాయి. సంబంధిత మంత్రులు కూడా వాటిల్లో పాల్గొంటారు. ఉదాహరణకు రాష్ట్రవ్యాప్తంగా రిలయన్స్ పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్న సీబీజీ ప్రాజెక్ట్ విషయంలో విద్యుత్ శాఖ మంత్రి, రెవెన్యూ మంత్రితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేశాం. రోజువారీ విధానంలో ప్రాజెక్ట్‌ను సమీక్షిస్తాం. అప్ డేట్ రాకపోతే నేనే స్వయంగా స్టేటస్‌ను అడిగి తెలుసుకుంటాను. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మరో ఉదాహరణ ఆర్సెల్లర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్. ఇండియాలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌ను విశాఖలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 15 నెలల్లో పూర్తిచేశాం. మేం ఎలాంటి ఎంవోయూ చేసుకోలేదు. ఇది గ్రౌండింగ్ దశలో ఉన్న ప్రాజెక్ట్. గత 16 నెలల్లో ఏపీకి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇందుకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే కారణం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మేం చేసి చూపిస్తున్నాం. మూడు రోజుల్లో ప్రాజెక్ట్‌కు క్లియరెన్స్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఎస్ఐపీసీ,ఎస్ఐపీబీ, కేబినెట్.. మూడు దశల్లో మూడు రోజుల్లోనే ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తోందని మంత్రి లోకేష్ వివరించారు.

## రాష్ట్రాలు పోటీపడితేనే భారత్ గెలుస్తుంది

మూడో కారణం స్టార్టప్ స్టేట్. పెట్టుబడుల కోసం మేం ఆకలితో ఉన్నాం. త్వరితగతిన పనులు పూర్తిచేయాలనే తపనతో ఉన్నాం. మాది జాతీయ దృక్పథం కలిగిన ప్రాంతీయ పార్టీ. జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపగలమని నమ్ముతున్నాం. అవి దేశానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ముందుగా ఏపీకి ప్రయోజనం కలుగుతుంది. గతంలో కూడా విమానాశ్రయాల ప్రైవేటీకరణ, టెలికం రంగంలో సంస్కరణలు, డిజిటల్ కరెన్సీ.. ఇప్పుడు డేటా సెంటర్స్ విషయంలో సానుకూల ప్రభావం చూపించాం. మిగతా రాష్ట్రాలు కూడా పెట్టుబడుల కోసం పోటీపడటం మంచి పరిణామం. రాష్ట్రాలు పోటీపడితేనే భారత్ గెలుస్తుంది. ఇది న్యూ ఇండియా. ప్రధాని మోదీ నాయకత్వంలో 30 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇది సాధ్యమే. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఆ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. కేంద్ర ప్రభుత్వ సంస్కరణలను మేం ముందుండి అమలుచేస్తున్నాం. ఉదాహరణకు కార్మిక సంస్కరణలు. 9 సంస్కరణల్లో 8 సంస్కరణలను 15 రోజుల్లోనే పూర్తిచేశాం. తొమ్మిదవది వచ్చే కేబినెట్‌లో ఆమోదం పొందుతుంది. సంస్కరణల ద్వారానే బ్యూరోక్రటిక్ అడ్డంకులను తొలగించవచ్చని సీఎం చంద్రబాబు ఎప్పుడూ విశ్వసిస్తారని మంత్రి లోకేష్ తెలిపారు.

## ట్రిలియన్ డాలర్ ఎకానమీగా విశాఖ

విశాఖ అంటే ఎంతో ప్రేమ. ఇది బెంగళూరు, గోవా రెండు ప్రపంచాల మేళవింపు. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. గూగుల్ ప్రకటన తర్వాత విశాఖలో కొత్త ఉత్సాహం, శక్తి వచ్చింది. మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. మాకు కావాల్సింది సమస్యల్లేని అభివృద్ధి. సీఎం చంద్రబాబునాయుడి దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమవుతోంది. మమ్మల్ని ముందుండి నడిపిస్తున్నారు. కాబట్టి ఏపీకి వచ్చి రెండు రోజులు గడపాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. అప్పుడే మా శక్తి, ఉత్సాహం మీకు తెలుస్తాయి. అదొక అద్భుతమైన కాన్ఫరెన్స్. ఏపీ గురించే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తాయని మంత్రి లోకేష్ వివరించారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

పలువురు పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమిటని ప్రశ్నించగా.. 2024 ఎన్నికల్లో పోటీచేసిన స్థానాల్లో 94 శాతం మేర విజయం సాధించామని అన్నారు. ఉద్యోగాల కల్పన కోసం ప్రజలు మాకు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేం హామీ ఇచ్చాం. అందుకే నేను ఇక్కడకు వచ్చాను. గత ప్రభుత్వ హయాంలోని ఐదేళ్లలో పలు ఇబ్బందులు తలెత్తాయి. 2014-19 మధ్య పాలసీల్లో ఒక్కటి కూడా మేం రద్దు చేయలేదు. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో సమగ్రాభివృద్ధి జరుగుతుంది. స్కిల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్, మైనింగ్, అగ్రిటెక్, రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ మాలిక్యూల్స్, డిఫెన్స్, ఏరోస్పేస్, కంప్రెస్డ్ బయోగ్యాస్, క్వాంటమ్ కంప్యూటింగ్, ఫార్మా, మెడికల్ డివైసెస్ మ్యానుఫాక్చరింగ్, స్టీల్, ఆక్వా రంగాల్లో వంటి రంగాల్లో ఏపీ-ఆస్ట్రేలియా కలిసి పనిచేసే అవకాశం ఉందని మంత్రి వివరించారు.

## వీడియో ప్రదర్శన

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తూ వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్, న్యూసౌత్ వేల్స్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ మాలిక్, న్యూ సౌత్ వేల్స్ లెజిస్లేటివ్ అసెంబ్లీ రివర్ స్టోన్ మెంబర్, ఎంపీ వారెన్ కిర్బీ, ఆస్ట్రేలియా స్కిల్ అండ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆండ్రూ గైల్స్, సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకి రామన్, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌లు

- ఏర్పాటులో సహకారం అందించండి
- ఆధునిక వ్యవసాయ నైపుణ్యాలను ఎన్‌జీ రంగా వర్సిటీతో పంచుకోండి
- వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ అగ్రిటెక్ పరిశోధకులకు మంత్రి లోకేష్ వినతి



సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఏపీలో ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌లు ఏర్పాటు చేయాలని ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ (WSU) ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ మంగళవారం WSUని సందర్శించారు. ఈ సందర్భంగా WSU అధికారులు మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం యూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఆధునీకరణకు సహకరించాలని కోరారు. WSU వాతావరణ నిరోధక పంటలు, ప్రెసిషన్ ఫార్మింగ్‌లో నైపుణ్యాలను ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, అగ్రి-ప్రొఫెషనల్స్‌కు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నిక్‌లు, అగ్రి-టెక్ ఇన్నోవేషన్లలో శిక్షణ ఇచ్చే సంయుక్త కార్యక్రమాలు నిర్వహించండి. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలతో స్థిరమైన నీటి నిర్వహణ, భూమి ఆరోగ్య ప్రాజెక్టులపై సహకారం అందించండి. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, ఏఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేసే ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు సహకరించండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యవసాయ విధానాలు, స్థిరమైన అభివృద్ధి వ్యూహాలపై పరిశోధన ఆధారిత సూచనలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

### ప్రపంచంలో నెం.1 స్థానంలో..

ఔూఖ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, పరిశోధకులు యూనివర్సిటీ ప్రత్యేకతలను తెలియజేస్తూ...1989లో ఆస్ట్రేలియాలోని గ్రేటర్ వెస్ట్రన్ సిడ్నీలో స్థాపించబడిన వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్స్, ఇన్నోవేషన్స్‌పై దృష్టి సారించిన ప్రముఖ విద్యాసంస్థగా అభివృద్ధి చెందిందని చెప్పారు. పరిశ్రమతో అనుసంధానమైన కోర్సులకు ప్రసిద్ధి చెందిన ఔూఖ... ఆరోగ్య, విద్య, వ్యాపార, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రావీణ్యం సాధించింది. స్థిరమైన అభివృద్ధిపై ప్రభావం చూపడంలో ప్రపంచంలో నెం.1 స్థానంలో ఉంది (THE Impact Rankings 2023 ప్రకారం). ప్రపంచంలోని టాప్ 2% విశ్వవిద్యాలయాల్లో ఔూఖ స్థానం సంపాదించింది (QS World University Rankings 2023 ప్రకారం). 70కి పైగా దేశాల నుండి 49వేల మందికి పైగా విద్యార్థులు, 3వేల మందికి పైగా సిబ్బందితో ఆస్ట్రేలియాలోని అతిపెద్ద, వైవిధ్యమైన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలిచిందని చెప్పారు.

భారతీయ విశ్వవిద్యాలయాలతో (ఉదాహరణకు IITలు) స్టూడెంట్ ఎక్స్ఛేంజి, సంయుక్త పరిశోధన, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ, భారతీయ పరిశ్రమలతో ఇన్నోవేషన్, వ్యాపార చొరవపై భాగస్వామ్యం వహిస్తున్నాం. ఔూఖ అనుబంధ హాక్స్‌బరీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎన్విరాన్‌మెంట్..భూమి ఆరోగ్యం, నీటి సామర్థ్యం, పర్యావరణ ప్రభావం తగ్గింపుపై దృష్టి సారించి స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై పరిశోధనల్లో ముందంజలో ఉందని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(IoT), డేటా విశ్లేషణలను ఉపయోగించి పంట దిగుబడులను పెంచడం, అనవసర వ్యయాన్ని తగ్గించడంపై అధునాతన పరిశోధనలు చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమ, ప్రభుత్వాలతో కలిసి స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, ఆటోమేటెడ్ వ్యవసాయ పరికరాలను అనుసంధానించే ఆధునిక అగ్రి-టెక్ సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాం. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా పరిశోధన, ప్రపంచ ఆహార భద్రతకు సహకరిస్తున్నట్లు చెప్పారు.



## ఏపీలో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకరించండి

**- పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌కు మంత్రి లోకేష్ వినతి**



సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): గ్రేటర్ సిడ్నీలో కీలక నగరం పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్‌ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. గత 20 సంవత్సరాలుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సార్టప్ స్టేట్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. అనంతరం హారిస్ పార్కులో లిటిల్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన రివర్ సైడ్ ఫుడ్ కోర్టును సందర్శించారు.

## గోల్డ్‌కోస్ట్‌లో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

గోల్డ్‌కోస్ట్/ ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది.సిడ్నీ పర్యటనపూర్తి చేసుకుని మంత్రి లోకేష్ మంగళవారం గోల్డ్‌కోస్ట్ చేరుకోగా ప్రవాసాంధ్రులు సాదరంగా ఆహ్వానం పలికారు. అందరినీ అప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ వారితో కలిసి ఫొటోలు దిగారు.











## పారిశ్రామిక రంగంలో కలిసి పనిచేద్దాం



- విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపండి
- న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్‌తో భేటీలో మంత్రి లోకేష్ వినతి

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఏపీలోని విశాఖపట్నంలో నవంబర్ 14. 15 తేదీల్లో జరిగే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ - 2025కి వ్యాపార ప్రతినిధి బృందాన్ని పంపించాలని ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ (NSW) ప్రీమియర్ క్రిస్ మిన్స్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఆ దేశంలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్ మంగళవారం క్రిస్ మిన్స్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అడ్వాన్స్ డ్ మ్యాను ఫ్యాక్చరింగ్, స్టార్టప్‌లు, గ్రీన్ టెక్నాలజీలలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్-న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ అండ్ ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఇన్నోవేషన్, వాణిజ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో న్యూ సౌత్ వేల్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని (MoU) సులభతరం చేయండి. న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ హబ్‌లతో (విశాఖపట్నం, అమరావతి, అనంతపురం) అనుసంధానించే ఎక్స్ఛేంజి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని మంత్రి లోకేష్ కోరారు.

రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూ సౌత్ వేల్స్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహించండి. క్లీన్ టెక్, కృత్రిమ మేధస్సు కేఐ), సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన, అభివృద్ధి (R&D) కోసం న్యూ సౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకారానికి ప్రోత్సహం అందించండి. విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ -2025కి న్యూ సౌత్ వేల్స్ మంత్రి నేతృత్వంలో వ్యాపార ప్రతినిధి బృందాన్ని ఆంధ్రప్రదేశ్‌కు పంపించండి. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డును (APEDB) న్యూ సౌత్ వేల్స్ ఆసియా-పసిఫిక్ వాణిజ్య కార్యక్రమాల్లో చేర్చేందుకు సహకారం అందించండి. న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ ఏజెన్సీలు, ఆంధ్రప్రదేశ్‌లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా సంయుక్త ఇంక్యుబేషన్ కార్యక్రమాలను అన్వేషించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ఎన్‌ఎస్‌డబ్ల్యూ ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్ కూడా పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలో భర్తీ

- కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు పెద్ద పీట
- సీఎం, మంత్రి లోకేష్ వల్లే విశాఖకు గూగుల్
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో ఎస్సీ హాస్టళ్ల ప్రారంభం, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి




కనిగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రకటించారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పర్యటించారు. ముందుగా కంచర్లవారిపల్లెలో రూ. 69.85 లక్షలతో నిర్మించిన నూతన ఎస్సీ హాస్టల్, హై స్కూల్లో పీఎం శ్రీ పథకం కింద రూ.69.70 లక్షలతో నిర్మించిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలాన్ని మంత్రి డా. స్వామి ప్రారంభించారు. తరువాత కనిగిరిలో రూ. 25 లక్షలతో ఆధునీకరించిన ఎస్సీ హాస్టల్ 2 ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ......కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం, దీపం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి అన్ని హామీలు అమలు చేశామన్నారు. మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇక నుంచి ప్రతి ఏటా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి స్వామి తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్లే విశాఖకు గూగుల్ వస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాడుపడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శలు చేస్తోందని ఆక్షేపించారు. ప్రజలు వైసీపీ అబద్ధాలు నమ్మే పరిస్థితి లేదని మంత్రి డా.స్వామి అన్నారు.

ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో మహిళలకు గత ఏడాదిగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి అనంతరం మిషన్లు అందజేస్తున్నామన్నారు. రానున్న కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కనిగిరిలోని మోడల్ స్కూలులో మంత్రి డా. స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ, కనిగిరి ఆర్డీవో, డీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

- గత ఏడాది కిడ్నీ రోగులకు రూ.164 కోట్ల ఖర్చు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి(చైతన్యరథం): కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకు మార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువర్తుల్లో ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతిరోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్డీపీ) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షల విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుందని తెలిపారు.

***ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లోని కేంద్రాలు సిద్ధం***

ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పీపీపీ విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. ఒక్కొక్క కేంద్రంలో 5 చొప్పున ఆధునిక రక్త శుద్ధి యంత్రాలు అందుబాటులోకొస్తాయి. ప్రతి కేంద్రానికి అనుబంధంగా ప్రత్యేకంగా ఆర్వో ప్లాంటు ఉంటుంది. ఈ కొత్త కేంద్రాల ఏర్పాటువల్ల డయాలసిస్ కోసం కిడ్నీ రోగాలతో బాధపడేవారు దూర ప్రాంతాలకు వ్యయప్రయాసలతో వెళ్లాల్సిన అవసరం తప్పుతుందని తెలిపారు.

***ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టులో 173 కేంద్రాలు***

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పీపీపీ విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రులు, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారని తెలిపారు.


***పీఎంఎన్డీపీ ద్వారా 59 డయాలసిస్ కేంద్రాలు***

ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పీఎంఎన్డీపీ) ఆధ్వర్యంలో 59 డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా కూడా అధిక సంఖ్యలో రోగులకు 4,95,186 సార్లు డయాలసిస్ జరిగింది. ఈ కేంద్రాలు జిల్లా, ఏరియా ఆసుపత్రు లు, సీహెచ్‌సీల్లో ఉన్నాయి. వైద్యుల సిఫారసు మేరకు రోగులకు సగటున నెలకు 6 నుంచి 8 సార్లు ఉచితంగా రక్తశుద్ధి చేస్తున్నారు.

గడచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో డయాలసిస్ చేయించుకున్న కిడ్నీ రోగుల కోసం కూటమి ప్రభుత్వం రూ.164 కోట్లు వ్యయం చేసింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ.110 కోట్లు, ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రూ.54 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టిందని వివరించారు. కిడ్నీలు శరీరంలో వ్యర్థాలను వడగడుతాయి. ఒకరోజులో దాదాపుగా 1,500 లీటర్ల రక్తాన్ని శుద్ధిచేస్తాయి. ఈ కిడ్నీలు అధిక రక్తపోటు, ఇన్ఫెక్షన్, మితిమీరిన మందుల విని యోగం, మధుమేహంతోనో దెబ్బతింటే రక్త శుద్ధి తప్పనిసరి. దీర్ఘకాలికంగా కిడ్నీ జబ్బులు ఉన్న వారికి జీవితాంతం డయాలసిస్ చేయాల్సిన అవసరం వస్తుందని తెలిపారు.

# భూ కబ్జా యత్నంపై ఫిర్యాదు

- తప్పుడు ఫ్యామిలీ సర్టిఫికెట్ సృష్టించారు
- గత ప్రభుత్వంలో వాలంటీర్ సహకారం
- దివ్యాంగుల స్థలం ఆక్రమణకు యత్నం
- విదేశీ ఉద్యోగం పేరుతో వంచన
- ప్రజావినతుల్లో బాధితుల అర్జీలు



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై అర్జీలు అందజేశారు. తమ గ్రామంలో తమ తల్లి పేరున సర్వే నెం. 102.2 నందు య.2.50 సెంట్లు భూమి ఉందని నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం చాటగొట్ల గ్రామానికి చెందిన మస్తా నయ్య తెలిపారు. తమ తల్లిదండ్రుల మరణానంతరం వారసుల అయిన తమకు చెందాల్సి ఉండగా చిదదల సుధాకర్ అనే వ్యక్తి తమ పొలానికి వారు వారసులమని చెప్పుకుని ఏ ఆధారం లేని చిదదల మంగమ్మ పేరుతో గత ప్రభుత్వంలో వాలంటీర్ సహా యంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తయారు చేయించారని తెలి పారు. వారిపై చర్యలు తీసుకుని తమ వారసత్వ భూమిపై తమకే హక్కులు ఉండేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు. ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించారు.

సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం దండువారిపల్లెకు చెందిన నగినా గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామం లో సర్వే నెం. 122-1 0.38 సెంట్లు స్థలం వికలాంగుల కోటా కింద తమ కుమారుడు కుళ్ళాయప్ప పేరుపై పట్టా మంజూరు చేశారు. అయితే తమ భర్త అన్న కుమారుడు బాబా తమ స్థలం లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయ త్నిస్తున్నాడు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మందిని ఆశ్రయించి తప్పుడు పత్రాలతో తమ స్థలాన్ని ఆక్రమిం చేందుకు చూస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం అడవికొలను గ్రామా నికి చెందిన వెంకట సత్యనారాయణ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ అబ్బాయి మహేష్ సత్యకుమార్ కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఒక ఏజెంట్ ద్వారా ఆ ఉద్యోగంలో ఏడాది క్రితం జాయిన్ అయ్యా డు. అదే ఏజెంట్ ద్వారా తమ స్నేహితులను కువైట్‌లో ఉద్యోగంలో జాయిన్ చేయిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేశారు.ఇప్పుడు స్నేహితుల కుటుంబాలు తమ ను డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేస్తున్నారు. వారిపై చర్య లు తీసుకుని సమస్యను పరిష్కరిం చాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు గ్రామానికి చెందిన రాకేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.121-2లో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులను కొందరు వ్యక్తులు అడ్డుకుంటూ తమపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తూ మనోభావాలను దెబ్బతీస్తున్నా రు. ఆలయాన్ని నాగర్ల కుమారుడు అయిన నాగర్ల రాములు తమ స్థలంలో 29-10-1987వ తేదీన నిర్మించారు. పోలీసుస్టేషన్, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన పంచాయితీలో గుడి నిర్మాణానికి అంగీకరించినా ప్రస్తుతం అడ్డుకుంటూ దేవతలను, భక్తులను అన రాని మాటలు అంటున్నారు. ప్రస్తుతం తాము ఏర్పాటు చేసుకున్న చిన్న బడ్డీలో పూజలు చేసుకుంటున్నా దానికి కూడా అడ్డుపడి మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

సత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన దస్తగిరి సాబ్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. అనంతపురం జిల్లా దండువు రిపల్లి గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండే వాళ్లం. తమ గ్రామంలో వైసీపీ నాయకులు వేధింపుల కారణంగా గ్రామం వదిలి హిందూపురం వచ్చి జీవనం సాగిస్తున్నాను. హిం దూపురం పట్టణంలోని సీపీఐ కాలనీలో ప్రభుత్వ స్థలంలో రేకులు వేసుకుని ఉంటున్నాను. ఆ స్థలానికి పట్టా ఇప్పించి ఇళ్లు మం జూరు చేయించాలని కోరాడు.

# లక్ష్మీనాయుడు కుటుంబానికి పరిహారం

- మృతుడి భార్య, పిల్లలకు భూమి
- హత్య కేసు విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు
- హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి(చైతన్యరథం): నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పొంగూరు నారాయణ తో కలిసి మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. ఇదే విషయంపై నేడు సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాధిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటిం చడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించినట్లు చెప్పారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా ప్రభుత్వం పరిహా రం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లిం చాలని సీఎం ఆదేశించినట్లు వివరించారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయా లని, విచారణ వేగవంతంగా జరిగేందుకు ప్రత్యేక పీపీని నియమిం చాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ హత్యకు కారణమైన నిందితు డికి ఎట్టి పరిస్థితిల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో తాను, మంత్రి నారాయణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నట్లు తెలిపారు. లక్ష్మీనాయుడు కుటుంబసభ్యులను కలిసి పరా మర్శించి ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు



తీసుకుంటామని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. నిందితుడు కాకర్ల హరిశ్చంద్రప్రసాద్ తన వాహనంతో తిరుమ లశెట్టి లక్ష్మీనాయుడు, పవన్, భార్గవ్‌లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనలో లక్ష్మీనాయుడు అక్కడికక్కడే మృతిచెందగా పవన్, భార్గవ్‌లకు తీవ్రమైన గాయాలైనట్లు తెలిపారు. హరిశ్చంద్రప్రసాద్, లక్ష్మీనాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో తేడాల వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అడ్డుకుంటున్నారు?

- వైసీపీ నాయకుల వ్యాఖ్యలు నీచం
- కంపెనీలు, పెట్టుబడులు ఓర్వలేకే విమర్శలు
- రాష్ట్ర వినాశనమే జగన్‌రెడ్డి నైజం
- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పీపీపీ విధా నంలో మెడికల్ కాలేజీలు నిర్మించి పేదలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెస్తుంటే.. వైసీపీ దీనిపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు 220 అదనపు మెడికల్ సీట్లు, అందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులోకి తెస్తో ందని తెలిపారు. జగన్ విధానాల వల్ల కాలేజీల నిర్మాణానికి 10 సంవత్సరాలకు పైగా సమయం పడితే.. కూటమి పీపీపీ విధానం ద్వారా కేవలం రెండేళ్లలో 1750 మెడికల్ సీట్లను అందుబాటు లోకి వస్తాయని తెలిపారు. ఈ విధానంలో ప్రభుత్వ నిబంధనలు, రిజర్వేషన్లు పూర్తిగా పాటించబడతాయని తెలిపారు. పీపీపీ వల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయ ని వివరించారు. జగన్‌రెడ్డి ఈ సేవలను పేదలకు చేరకుండా అడ్డుకోవడం దారుణమని దుయ్యబట్టారు. వైసీపీ తమ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీనైనా నిర్మించిందా అని ప్రశ్నిస్తూ, ఖర్చు చేసిన నిధులు కేంద్రం నుంచి వచ్చినవేనని ఎద్దేవా చేశారు. జీఓ 107, 108, 133 ద్వారా జగన్ ప్రభుత్వమే ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50



శాతం సీట్లను ప్రైవేటీకరించిందని, కూటమి ప్రభు త్వం కొత్తగా ఎలాంటి ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టం చేశా రు. పీపీపీ కాలేజీలు 33 ఏళ్ల తర్వాత పూర్తిగా ప్రభుత్వ స్వాధీ నంలోకి వస్తాయని తెలిపారు.

**కంపెనీలు, పెట్టుబడులు ఓర్వలేకే విమర్శలు**

45 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల విజనరీ నాయకుడు చంద్రబాబు హైదరాబాద్, సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి నట్లే..ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళతారని తెలిపారు. లోకేష్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి.. దేశంలో ఏ రాష్ట్రం సాధించలేని భారీ పెట్టుబడు లను లోకేష్ సాధించారని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ లక్షలాది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను అందిస్తుందని, ఇతర రాష్ట్రాలు గూగుల్‌ను తీసుకురాలేకపోయామని ఆవేదన చెందు తుంటే వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేక నీచ వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గూగుల్ రాష్ట్రానికి వచ్చిందా లేదా అని సీఈఓ సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పాలని వైసీపీ కోరడం అవివేకమని తెలిపారు. ఒకవైపు గూగుల్ రాలేదని, మరోవైపు దాని వల్ల పర్యావరణం దెబ్బతింటుందని వైసీపీ వాదనలు చేస్తోం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనల కోసం వందలాది చెట్లను నరికినప్పుడు పర్యావరణం దెబ్బతినలేదా అని ప్రశ్నించా రు. వైసీపీ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు తీసుకురాలేకపోయిందని, ఉన్న ప్రాజెక్టులను కూడా నాశనం చేసిందని దుయ్యబట్టారు. జాకీ, అమర్ రాజా సంస్థలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని, కియా సంస్థను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత భవిష్యత్తును ఫిష్, మటన్ మార్కెట్లకు వైసీపీ పరిమితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రజాధనాన్ని పార్టీ కార్యాలయా లకు రంగులు వేయడానికి వృథా చేసిందని, పర్యావరణాన్ని పట్టించుకోకుండా రుషికొండలో భవనం నిర్మించిన జగన్, మెడిక ల్ కాలేజీలను మాత్రం నిర్మించలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాంలో తాడేపల్లిపై ఆధారాలు చూపిస్తుండగా, దృష్టి మళ్లించేందుకు కల్తీ మద్యం కథను వైసీపీ సృష్టించిందని తెలిపారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రాళ్లపాడులో ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్యను కులాలతో ముడిపెట్టి, వైసీపీ విషప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొడు తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు, అది రాక్షస సమూహమని తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని పట్టి పీడించిన ఒక భూతాన్ని తరిమికొట్టామని ఆనందో త్సవాలతో ప్రజలు ఘనంగా దీపావళి పండుగ జరుపుకు న్నారని తెలిపారు. వైసీపీ స్వభావంలో విధ్వంసం ఉందని, అధికా రంలో ఉన్నా, లేకపోయినా వారి ధోరణి నాశనకారిగానే ఉంటుందని, ఈ విధ్వంస వ్యాధి రాష్ట్రాన్ని మళ్లీ ఆక్రమించకుండా ప్రజలు కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జే బ్రాండ్స్‌తో ప్రాణాలు తీసిన చరిత్ర వైసీపీదే

- కల్తీ మద్యం తయారు చేయించి అమ్మారు
- వేల మంది చనిపోయినా పట్టించుకోలేదు
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి

మంగళగిరి(చైతన్యరథం): జే బ్రాండ్స్‌తో ప్రాణాలు తీసిన చరిత్ర వైసీపీదేనని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు బడుగు బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే.. కల్తీ మద్యంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయచంద్రారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడలోని మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి ఆరుగురు వ్యక్తులు చనిపోతే చర్య లు శూన్యమని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి 2019 ఎన్నికల్లో సీటు ఇచ్చి ఎన్నికలకు పంపించిన వ్యక్తి జగన్ అని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలోని కావలిలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతా ప్‌కుమార్‌రెడ్డిపై కల్తీ మద్యం వ్యవహారంలో కేసులు ఉండటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులను పార్టీలోనే ఉంచుకుని మంత్రులను చేసిన నీచ సంస్కృతి జగన్‌రెడ్డిదని ధ్వజ మెత్తారు. జంగారెడ్డిగూడెంలో నాటు సారా తాగి 27 మంది చనిపోతే.. పోస్టుమార్టం లేకుండా కేసును పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. మద్యం పూర్తిగా నిషేధం



అన్న జగన్మోహన్ రెడ్డి 2019-24 మధ్య కాలంలో మద్యం వ్యాపారం చేసుకున్నార న్నారు. నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి ప్రభుత్వమే మద్యం అమ్ముకునేలా చేసినట్లు గుర్తు చేశారు. 25 సంవత్సరాలు మద్యం తాగిన వారిని తాకట్టు పెట్టి రూ.30వేల కోట్లు తీసుకురావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

**జగన్‌వి డైవర్షన్ పాలిటిక్స్**

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూడలేక జగన్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. నారాసుర వారి సారా అని సాక్షిలో టైటిల్ పెట్టి.. విదేశాలకు వెళ్లి జగన్ ఎంజాయ్ చేస్తున్నాడని మండిపడ్డారు. 2019లో సొంత బాబాయ్ ను హత్య చేసి నారాసుర వారి రక్త చరిత్ర అని సాక్షిలో రాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత చెల్లిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఏడిపించిరన్నారు. వేంకటేశ్వర స్వామి పింక్ డైమం డ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక జగన్ నీచ రాజకీ యాలకు తెర తీస్తున్నట్లు ఆరోపించారు. కోడి కత్తి కేసులో దళిత యువకుడ్ని ఐదేళ్లు జైల్లో ఉంచారన్నారు. గులక రాయి దాడిలో బీసీ బిడ్డను ఇబ్బంది పెట్టినట్లు మండిపడ్డారు. జగన్‌రెడ్డి నాయకత్వంలో వైసీపీ నాయకులు రూ.3500 కోట్ల కల్తీ మద్యం కుంభకోణానికి తెర తీశారు.. భారతదేశ చరిత్రలో మద్య చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యంపై సిట్ వేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నాయకులే నకిలీ మద్యం తయారు చేసి అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడిందని మండిపడ్డారు. వైసీపీ కల్తీ మద్యంతో రాష్ట్రం లో 30 వేల మంది చనిపోయారని.. 35 లక్షల మంది కిడ్నీ, లివర్, పక్షవాతంతో మంచాన పడ్డారని ఆరోపించారు. ఏపీలో కల్తీ మద్యం జరుగుతోందని అమెరికా ల్యాబ్‌లే స్పష్టం చేశాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మద్యం కోసం చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన చరిత్ర వైసీపీ పార్టీదని గుర్తు చేశారు. కల్తీ మద్యం తాగలేక ఏపీ ప్రజలకు పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అనేక కేసులు పెట్టి వేధించి నీచ రాజకీయం వైసీపీ వాళ్లదని గురుమూర్తి అన్నారు. బడుగు బలహీన వర్గాల శవాల పునాదుల మీద వైసీపీ మద్యం వ్యాపారం చేసిందన్నారు.

**గౌడ కులంపై మాట్లాడే హక్కు జోగికి లేదు**

గౌడ కులం గురించి మాట్లాడే హక్కు జోగి రమేశ్‌కు లేదన్నారు. రేపల్లెలో అమరనాథ్ గౌడ్ అన్ యువకుడిని బతికి ఉండగానే వైసీపీ వాళ్లు పెట్రోల్ పోసి తగలపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో గౌడ్ కులస్తులకు బార్ లైసెన్సులలో 10 శాతం ఇచ్చినట్లు గుర్తు చేశారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ టీడీపీ పార్టీని గుర్తు చేశారు. జగన్ రెడ్డి హయాంలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన 16 వేల పైచిలుకు పదవులు కోల్పోయినట్లు గుర్తు చేశారు. బీసీ కార్పొ రేషన్‌లకు సంబంధించి లక్షల కోట్లు దారి మళ్లించి.. వందలాది బీసీ యువతను హత్య చేసిన నీచ చరిత్ర వైసీపీ వాళ్లదని ధ్వజమె త్తారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వైసీపీ.. రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకుంటుదని హెచ్చరించారు.

# సమాజానికి రక్షణ కవచం పోలీసులు

**వారి త్యాగాలు వెలకట్టలేనివి - హోంమంత్రి వంగలపూడి అనిత - సంస్మరణ దినోత్సవంలో ఘన నివాళి**



మంగళగిరి(చైతన్యరథం): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత అమరవీరులకు నివాళు లర్పించారు. మంగళగిరి ఆరో బెటాలియ న్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, హోంమంత్రి వంగల పూడి అనిత పాల్గొన్నారు. ఈ సభలో హోంమంత్రి మాట్లాడుతూ ఇది ఒక సంస్మరణ దినం కాదు. దేశ భద్రతకు, ప్రజా రక్షణకు పోలీస్ వ్యవస్థ చేసిన అపూర్వ త్యాగానికి చిహ్నమైన రోజని కొని యాడారు. ఈ ఏడాది విధి నిర్వహణలో అమరులైన వారి కుటుం బాలకు సానుభూతిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**ప్రజా భద్రత ప్రభుత్వ లక్ష్యం**

మన ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన, సురక్షితమైన పాలన అందించడానికి కట్టుబడి ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా ప్రజలకు చేరు కోవాలంటే, అంతర్గత భద్రత పటిష్టంగా ఉండాలి. ఆ భద్రతా కవచంగా నిలిచింది మన పోలీస్ శాఖ. మీరు ప్రజా సన్నిహితం, సేవాతత్వం అనే మానవీయ కోణాన్ని విధుల్లో మమేకం చేసు కోవడం ద్వారా ప్రజలలో ఆదరణ, గౌరవం పెంపొందించుకోవ డమే కాకుండా ప్రభుత్వానికి సైతం మంచి పేరు తెచ్చి పెడుతు న్నారని ప్రశంసించారు.

**కూటమి ప్రభుత్వంలో విజయాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా బాలి కలు, మహిళల భద్రతకు శక్తి యాప్, "శక్తి టీమ్‌లను" ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో మహిళలపై వేధింపులు, ఆగడాలకు పాల్పడాల న్న ఆలోచనకే భయపడే పరిస్థితులు తీసుకు వస్తున్నాం. మాదకద్రవ్య రహిత రాష్ట్రం కోసం "ఈగిల్" ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి గంజాయి, మత్తుపదార్థాల ఉత్పత్తి, రవాణా, విని యోగం వంటి ప్రక్రియలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. అదృశ్యమైన బాలికలను గుర్తించేందుకు చేపట్టిన ఆపరేషన్ ట్రేస్ ప్రాజెక్ట్‌లో ఒక్క నెలలోనే 670 మంది బాలికలను గుర్తించి కుటుం బాలకు అప్పగించాం. విద్యార్థులను మాదక ద్రవ్యాల బారినుంచి రక్షించేందుకు విద్యాసంస్థల పరిధిలో ఆపరేషన్ సేఫ్ కింద డ్రైవ్ నిర్వహించి 25,807 కేసులు నమోదు చేసి రూ.40.62 లక్షల జరిమానా విధించినట్లు చెప్పారు.

**మావోయిస్ట్ రహిత రాష్ట్రం**

మావోయిజంపై మనం సాధించిన విజయం ప్రభుత్వ సంక ల్పానికి నిదర్శనం. ప్రజలు మావోయిస్టులకు వ్యతిరేకంగా నిలబ డడం మన నైతిక విజయంగా భావిస్తున్నాను. అలాగే తుఫానులు, వరదలు వంటి విపత్తుల సమయంలో ముందస్తు చర్యలతో ప్రాణ నష్టం జరగకుండా పోలీసులు కాపాడగలిగారు. పోలీస్ సంక్షేమం, ఆధునీకరణలో ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. పోలీస్ సిబ్బంది మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమం అవసరం. ముఖ్య మంత్రి చంద్రబాబు పోలీస్ బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. 6,100 పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు పూర్తి చేశాం. దీని ద్వారా పని ఒత్తిడి తగ్గింది. విధి నిర్వహణలో మర ణించిన పోలీస్ కుటుంబాలకు కోటి బీమా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కింద కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు, హోం గార్డులకు రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సర్వీసులో మరణించిన పోలీస్ కుటుంబాలకు అర్హులైన వారికి కారుణ్య నియామకం కల్పిస్తున్నట్లు తెలిపారు. నూతన ఆధునిక పోలీస్ స్టేషన్లు, సాంకేతిక పరిజ్ఞానం, వాహనాలు సమకూర్చి స్మార్ట్ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తున్నాం.

**పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

పోలీసుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. పోలీసుల కుటుంబాల సంక్షేమంపై దృష్టి సారించాం. విద్య, ఆరోగ్య, హౌసింగ్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నాం. సమాజానికి సేవ చేయాలనే తపన నేటి యువతలో పోలీస్ ఉద్యోగాలపై అమితమైన ఆసక్తి పెరిగింది. మహిళలూ పోలీస్ సేవలోకి అడుగుపెడుతున్నా రు..ఇది గర్వించదగిన విషయమన్నారు. ఉద్యోగావకాశాలు కల్పిం చడం, శిక్షణ, ఇతర వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. నూతన టెక్నాలజీ, ఆధునిక వాహనాలు, సదుపాయాలు అందిస్తున్నట్లు చెప్పారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు శ్లాఘనీయం

- **సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎనలేనిది**
- **కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**
- **అమరవీరుల స్థూపం ఎదుట నివాళులు**

అమలాపురం (చైతన్యరథం): సురక్షిత సమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. తొలుత ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధి కారులు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మ రణ దినోత్సవం పోలీసు బలగాల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, త్యాగాన్ని వీరోచిత పోరాటాలను స్మరించుకున్నారు. దేశ భద్రత, ప్రజా శాంతి కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని దేశ వ్యాప్తం గా స్మరించుకుంటారు. పోలీసు సేవలను గౌరవించే రోజుగా, సివిల్ సొసైటీ భద్రతా వ్యవస్థల మధ్య పరస్పర గౌరవాన్ని మరిం త బలోపేతం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ సిబ్బంది యొక్క త్యాగాలు, శౌర్యాన్ని స్మరించుకుంటూ గౌరవ వందనం సమర్పించారు. వారి అపారమైన ధైర్యం దేశభక్తికి చిహ్నంగా ఈ దినోత్సవాన్ని ప్రకటిం చారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా నిలబడి వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటూ మన్నారు. అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు లు చేస్తున్న సేవలు, కష్టాలు నిరంతరకృషి శ్లాఘనీయమన్నారు. ఈ దినోత్సవ విశిష్టతను ప్రజలకు తెలియజేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బంది ని స్మరించుకుని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1959లో లద్దాఖ్ ప్రాంతంలో చైనా సైన్యం చేతిలో 10 మంది భారత సాయుధ పోలీసులు వీర మరణం పొందిన నాటి నుంచి ఈ సంస్మరణ దినోత్సవం ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదని అన్నారు. దేశం కోసమే ఈ దేహమని..ప్రజల కోసమే మా ప్రాణ మంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీ రులకు శ్రద్ధాంజలి ఘటించారు. దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి దినం ధైర్యంగా పోరాడు తూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకో వడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. అమరు లత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందని తెలిపారు. నేడు ఆరంభమైన సంస్మ రణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవమైన ఈనెల 31తో ముగుస్తాయన్నారు. అనంతరం విధి నిర్వహణలో వీరమరణం పొందిన అమలాపురం ఎస్సై అశోక్ కుటుంబానికి, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబసభ్యులకు జ్ఞాపికలతో పాటుగా ఆర్థిక సహాయాన్ని పోలీసు శాఖ తరపున పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, డీఎస్పీలు పాల్గొన్నారు.



## మాలేపాటి మృతి బాధాకరం

**కుటుంబానికి అండగా ఉంటాం**

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



నెల్లూరు (చైతన్యరథం): దగదర్తిలో ఆగ్రోస్ చైర్మన్, టీడీపీ నేత మాలేపాటి సుబ్బానాయుడు అంత్యక్రియల్లో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్వామి పాల్గొన్నారు. మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. సుబ్బానా యుడు మృతి బాధాకరం..పార్టీకి చేసిన సేవలు ఎనలేనివి.. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కావలి నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేశారు..ఆయన మృతితో అంకిత భావం కలిగిన కుటుంబసభ్యుడిని టీడీపీ కోల్పోయింది. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

## పేకాట శిబిరాలపై నివేదిక ఇవ్వండి

**డీజీపీకి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): ఏపీలో జూదం ఆడటం, నిర్వహిం చడం, ప్రోత్సహించడం నేరం. ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్‌లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ – 1974 ప్రకారం శిక్షార్హులు. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ నెలవారి మామూళ్లను అధికా రులకు అందజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆరా తీశారు. పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపం లో తెలియజేయాలని డీజీపీని ఆదేశించారు.

## పోలీసుల సంక్షేమానికి కృషి అమరవీరుల త్యాగాలు మరువం

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం పోలీసుల అమరవీరుల దినోత్సవంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల సేవలు స్ఫూర్తి దాయకం. అమరులైన పోలీసుల త్యాగం, స్ఫూర్తి, ధైర్య సాహసాలు భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు వెలక ట్టలేనివి. వారు లేని సమాజాన్ని ఊహించలేం. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలే తమ కుటుంబంగా శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతున్నారు. పోలీసుల సంక్షేమానికి కూట మి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# పేర్ని నాని.. ఇదీ నీ కబ్జాల చరిత్ర

- రెడ్ లైన్ దాటావ్..ఇక వదిలిపెట్టేది లేదు
- బందరు అభివృద్ధి ఓర్వలేకే విమర్శలు
- వేల కోట్ల ఆస్తులు ఎక్కడివి మీకు?
- పేదల భూములు బొక్కింది మీరే
- నాడు ఆర్యవైశ్యులను వేధించారు
- నేడు వారిపై ప్రేమ నటిస్తున్నారు
- దశాబ్దాలుగా వ్యాపారం చేస్తున్న తమ కుటుంబంపై నిందలా?
- బందరు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోం
- అభివృద్ధి అడ్డుకుంటే సహించం
- ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నంలో జరుగుతున్న అభి వృద్ధి, కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక పేర్ని నాని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పేర్ని ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పేర్ని నాని రాజకీయాల్లోకి వచ్చిన ప్పటి నుంచి ప్రజలను, వ్యాపారులను వేధించడమే పనిగా పెట్టుకు న్నారు. తాను తప్ప మరెవరూ ఉండకూడదు అనేలా పేర్ని నాని వ్యవహరిస్తున్నారు. మచిలీపట్నం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణరావును రాజకీయంగా సమాధి చేసేందుకు అతని కుమారుడికి కౌన్సిలర్ టికెట్ ఇప్పించి అతనికి వ్యతిరేకంగా పావులు కదిపి ఓడించారు. 1999లో నడకుదిటి నరసింహారావు మంత్రిగా ఉన్నపుడు అనేక రకాలుగా వేధించారు. తర్వాత నన్ను తప్పుడు కేసులో ఇరికించి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించారు. పేర్ని నాని 2004లో ఎమ్మెల్యేగా గెలి చిన వెంటనే నా తండ్రి, తాత 1950ల్లో కొనుక్కున్న వ్యవసాయ భూములను అసైన్డ్ భూములు అని ప్రచారం చేసి కొట్టేయాలని ప్రయత్నిస్తే.. మేము తాడో పేడో అన్నట్లు పోరాడి సాధించుకు న్నాం. 2014లో ఎన్నికలకు ముందు నాపై ఇన్ కంట్యాక్స్‌తో సోదాలు నిర్వహించి వేధించారు. మచిలీపట్నంలో వేలాది మందికి ఉపాధి కల్పించిన నా కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. రైస్ మిల్స్ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత మా కుటుంబానిది. మచిలీపట్నంలో అధునాతన రైస్ మిల్లులను ఏర్పా టు చేసిన ఘనత తన తండ్రిదే. తన మామ నడకుదిటి నరసిం హారావు రాజకీయాల్లోకి రాక ముందే నవీన ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీ ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు.

### పేదల భూములు బొక్కిన పేర్ని

పేదల భూముల్ని బలవంతంగా లాక్కోవడంలో పేర్ని నాని నిష్ణాతుడు. 1985లో మా అన్నయ్య పెళ్లికి తిరుపతి వెళితే.. పేర్ని కృష్ణమూర్తి..నాటి మున్సిపల్ ఛైర్మన్ బలగం పీతాంబరేశ్వరరావుకు చెందిన 440 గజాల భూమిని బలవంతంగా లాక్కున్నారు. 1997 లో జిల్లా ఏడీజే కోర్టులో మాకు అనుకూలంగా తీర్పు రాగానే హైకోర్టుకు వెళ్లి వేధింపులకు పాల్పడ్డారు. కొనకళ్ల బుల్లయ్య, తాను కలిసి భూములు కొట్టేశామని చెప్పడానికి పేర్ని నాని సిగ్గుపడాలి. 2009లో అగ్రిమెంట్ చేసుకుంటే దానికి మోకాలడ్డి, 2016లో బుల్లయ్య సెటిల్ చేయడంతో అప్పుడు రిజిస్ట్రేషన్ చేశా రని పేర్ని నానికి తెలియదా? నేను మంత్రిగా ఉన్నప్పటికీ.. చట్టబద్ధంగానే నడచుకున్నాం తప్ప ఎక్కడా తప్పు చేయలేదని తెలిపారు.

### కులం పేరుతో రాజకీయాలా?

ఆర్య వైశ్యులను బెదిరిస్తున్నామని, వేధిస్తున్నామని చెప్పడం పేర్ని నాని చెప్పడం హేయం. కులం, మతం ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయడంలో వైసీపీ నేతలది, పేర్ని నానిది అందె వేసిన చెయ్యి. నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయం లో ఆర్యవైశ్యులెవరికైనా అన్యాయం జరిగిందని పేర్ని నాని నిరూపించగలరా? అని ప్రశ్నించారు. జెల్లూరు గోపి తమ్ముడు శ్రీధర్, ఇతర సోదరులంతా కలిసి మార్కెట్ ధరకు అమ్ముకుంటే దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం. ఇందూరి బాపనయ్య అనే వ్యక్తి భూమిని ఎవరికో అమ్ముకున్నారు. దాన్ని కోర్టు పరిష్కరించిన విషయం కూడా తెలియని దిక్కుమాలిన స్థితిలో పేర్ని నాని ఉన్నాడు. మచిలీపట్నంలో కుటుంబసభ్యుల మధ్య నెలకొన్న వివాదాలను కూడా తనకు అంటగట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

### బందరుకు ఏం చేశామో చర్చకు సిద్ధమా?

రాజకీయంగా బందరుకు నువ్వేం చేశావో.. నేనేం చేశానో తేల్చుకుందాం..దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పుకునే పేర్ని నానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ప్రశ్నించారు. ముడా భూముల్ని అక్రమంగా తవ్వేసి లక్షల ట్రిప్పుల మట్టి తరలించడం వాస్తవం కాదా. మంగలేరు వద్ద 7 ఎకరాల భూములను లెవల్ చేయించు కున్నావ్. ఆ మట్టి ఎక్కడి నుండి తెచ్చావ్? మైనింగ్ పర్మిట్లున్నా యా? వాసవి వెంచర్ నీది కాదా. దాన్ని లెవల్ చేయడానికి ముడా బూములు తవ్వేయడం వాస్తవం కాదా? నాలా, ముడా నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపట్టాం. వాటికి అనుమతులు లేవని చెప్పడానికి సిగ్గుండాలి. 2005లో నవీన ఇండస్ట్రీస్ పేరుతో రైస్ మిల్ మిషనరీ తయారీ ప్లాంటును నా తండ్రి ఏర్పాటు చేశారు. అప్పుడు అన్ని అనుమతులు తీసుకు న్నాం. ఇప్పుడూ అనుమతులు తీసుకున్నాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.5 కోట్లు రుణం తీసుకుని నా కుమారుడు వ్యాపారం చేసుకుంటే తప్పా? కొత్త నిబంధనల ప్రకారం ఇచ్చిన డిమాండ్ మేరకే మా నిర్మాణాలు చేపడుతుంటే.. దాన్ని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

### భూముల కబ్జాపై సమాధానం చెప్పాలి

బైపాస్ రోడ్డులో రూ.15 కోట్ల విలువ చేసే 3800 గజాల స్థలాన్ని 2023లో అమ్ముకున్నావు. బైపాస్ రోడ్డుకు అవతల ఎకరం 50 సెంట్ల స్థలాన్ని అమ్ముకున్నావు. విజయవాడలో కొన్ని ప్లాట్లు అమ్ముకున్నావు. మోనికా టవర్స్ పక్కన 1.26 ఎకరాలు మేము అమ్ముకుంటే.. ఆ స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్లు పెట్టి పేర్ని నాని కబ్జా చేశాడు. ఇది నిజమో కాదో పేర్ని నాని సమాధానం చెప్పాలి. బందరులోని రంగనాయకుల స్వామి దేవాలయానికి చెందిన భూముల్ని వేలం పెట్టించి సిండికేట్ ఏర్పాటు చేసి కొనుగోలు చేసి, వాటిని మామయ్య, భార్య పేరుతో రాయించు కోవడం వాస్తవం కాదా? అందులో ఉన్న హైటెన్షన్ కేబుళ్లను కనీసం రూపాయి ఛలానా చెల్లించకుండా మళ్లించుకోవడం నిజం కాదా? రోడ్డు విస్తరణ విషయంలో హడావుడి చేస్తున్న పేర్ని నానిని అడుగుతున్నా.. 2006లో రోడ్డును కొట్టేసి, 2011లో 40 అడుగులకు విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొం దించింది మీరు కాదా అని ప్రశ్నించారు.

### దినాల సత్రం, గోసంఘం భూములను కబ్జా చేశారు

సమస్య ఉందని ప్రజలు చెప్పినపుడు స్థానిక ఎమ్మెల్యేగా నేను, అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లి పరిష్కరిస్తాం. గతంలో మెడికల్ కాలేజీ పేరుతో చుట్టు పక్కల ఎర్రజెండాలు పాతిస్తే.. మేము పోరాడి రైతులకు న్యాయం చేయించాం. ఆర్యవైశ్యులకు నీవు చేసిన ద్రోహం, దగా గురించి ప్రజలెవర్ని అడిగినా చెబుతారు. దినాల సత్రం భూములను పేర్ని నాని కబ్జా చేయడం వాస్తవం కాదా? దాన్ని ప్రశ్నించినం దుకు 80 ఏళ్ల వయసున్న గున్నయ్య శెట్టిపై అత్యాచారం కేసు పెట్టించావు. మెహర్ బాబా, మోటమర్రి బాబాప్రసాద్, మామిడి మురళీపై అత్యాచారం కేసులు పెట్టి వేధించిన నీవు కూడా ఆర్యవైశ్యుల గురించి మాట్లాడడమేనా? మాకు అన్యాయం జరిగిందని ఏ ఒక్కరైనా వచ్చి ఇప్పటి వరకు చెప్పడం చూశా వా? గో సంఘం కోసం దాతలు ఇచ్చిన 25 ఎకరాల భూముల ను కొట్టేసి, నీ మనుషులకు దోచిపెట్టడం వాస్తవం కాదా? జిల్లా పరిషత్ నుండి ఉన్న రోడ్డు విస్తరణ సమయంలో దౌర్జన్యంగా, బెదిరించి సంతకాలు పెట్టించావు. ఏ ఒక్కరికైనా పైసా ప్రయో జనం ఇచ్చావా? బట్టలకొట్టు గాంధీ షాపులో వ్యాపారం జరుగు తున్న సమయంలోనే జేసీబీలతో కొట్టించేశావ్. కృష్ణా మోడ్రన్ డ్రెస్ షాపు ముందు పెద్ద గుంత తవ్వి వేధించడం మరిచిపో యారనుకున్నావా? జందు రాజా గారికి చెందిన మల్టీప్లెక్స్ వెనుక స్థలాన్ని బెదిరించి లాక్కోవడం వాస్తవం కాదా? డీ మార్ట్ పక్కనున్న వరం మాల్ కూడా రాయించుకుంటే.. కూటమి ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రారంభించాం. కన్యకా పరమేశ్వరి కమిటీని వేధించి, ఆలయ ఆస్తులను కబ్జా చేయడం నిజం కాదా? అని ప్రశ్నించారు.

### రోడ్డు విస్తరణకు చర్చలు జరుపుతున్నాం

మూడు స్తంభాల సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ఉన్న రోడ్డును విస్తరించేందుకు అవసరం మేరకు అందరితోనూ చర్చలు జరుపుతున్నాం. నీలా యజమానుల్ని దగా చేయకుం డా.. ప్రతిఒక్కరికీ నాలుగు రెట్ల విలువైన టీడీఆర్ బాండ్లు ఇప్పిస్తాం. షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా షాపు లు కేటాయిస్తాం. బెల్లంకొట్టు సందులో వ్యాపారులతో చర్చలు జరిపిన తర్వాతే ముందుకు వెళుతున్నాం. పదవుల కోసం ముడుపులు తీసుకున్నామని పేర్ని నాని మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నీలా పదవులు అమ్ముకోవడం, తండ్రి ఉండగానే దరఖాస్తులు పెట్టడం, ఛైర్మన్‌గా కౌన్సిలర్ల మేండేట్లు చింపేసి దళితుడి ఓటమికి కారణం నీవు కాదా? డబ్బుకు పదవులు అమ్ముకునే పరిస్థితి తెలుగుదేశం పార్టీలో ఉండదని పేర్ని నాని గుర్తుంచుకోవాలి. చంద్రబాబు ఆధ్వర్యంలోని కమిటీ ఆధ్వర్యంలో మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తామని తెలుసు కోవాలి. కార్యకర్తలు, నాయకులు డబ్బులు వసూల్ చేస్తున్నారని, మట్టి తవ్వుకుంటున్నారని పిచ్చి పిచ్చిగా వాగితే ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. వాలంటీర్లతో ఇళ్లు కట్టుకునే వారిని వేధించడం వాస్తవం కాదా. ఇంటికి చుట్టం వచ్చినా నిఘా పెట్టి అవస్థల పాలు చేయడం నిజం కాదా.? చేయాల్సిన పాపాలన్నీ చేసి.. నీతిగా ఉండే పార్టీపై నిందలేస్తే నాలుక చీలుస్తాం. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా మచిలీపట్నం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం. బందరు అభివృద్ధిని ఛాలెంజింగ్‌గా తీసుకుంటున్నాం. ఇప్పటికే బందరు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం. కూటమిపై, కూటమి నాయకత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి పారిపోతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రోడ్లపై పట్టాలిస్తే తప్పేంటి అని చెప్పిన పేర్ని నాని ఇప్పుడు అదే మాట మాట్లాడగలడా? బెల్లం కొట్టు సందులో మాది కూడా 110 గజాలు పోతోంది. ఆ విషయం పేర్నినానికి తెలియదా అని ప్రశ్నించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- సంస్మరణ దినోత్సవంలో ఘననివాళి

శ్రీకాకుళం(చైతన్యరథం): ప్రజారక్షణ విధుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసుల త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రారంభంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళు లర్పించారు. పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రజలు సంతోషంగా జీవిస్తారని ఆయన అన్నారు. విధి నిర్వర్తనలో ప్రాణాలు అర్పించిన పోలీసుల కుటుంబాలకు ప్రభు త్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, మానప్రాణాల రక్షణలో పోలీసులు చూపిస్తున్న అంకిత భావం అభినందనీయమని పేర్కొన్నారు. సరిహద్దులో దేశాన్ని కాపాడే సైనికులు ఒక ఎత్తైతే, దేశంలో ప్రజల భద్రతను కాపాడే పోలీసులు మరో ఎత్తు అని వ్యాఖ్యానించారు. పోలీసుల ధైర్యం, త్యాగం దేశానికి గర్వకారణమన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలు సుకున్నారు. నక్సలిజం అరికట్టడంలో, గంజాయి మరియు మాదకద్రవ్యాల రవాణాను నియంత్రించడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా విచ్చలవిడిగా జరిగిందని విమర్శించారు. మాదక ద్రవ్యాల వాడకం వలనే మహిళలపై అఘాయిత్యాలు, అపహరణలు, రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నా యని, వీటిని అరికట్టడంలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులను సూచించారు. సైబర్ క్రైమ్‌పై ప్రజల్లో అవగాహన పెంచుతూ, టెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకోవాలన్నారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. రాత్రింబవళ్లు కష్టపడే పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు.



# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేయాలి

**•డి.బ్లాక్ నందు పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం హుకుంపేట పంచాయితీ డీ.బ్లాక్ నందు నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను మరియు పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ఆక్రమణలు తొలగించడం సహజమని, ఆ క్రమంలో డ్రైనేజీ నిర్మాణ పని జాప్యం అవుతుందని అన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేక మురుగునీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు సమస్యను తెలుపగా, స్థానిక రైతులతో మాట్లాడి పనులు పూర్తి అయ్యే వరకు మురుగునీరు బయటకు పోయేందుకు సహకరించాలని, నెల రోజుల వ్యవధిలో మొత్తం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సర్వే చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని, అధికారులను హెచ్చరించారు. అనంతరం సాటిలైట్ సిటీ సి.బ్లాక్ నందు కళ్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఇ రవికుమార్, ఏ.ఈ సంపత్ కుమార్, వాసిరెడ్డి బాబి, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, హీరా సింగ్, చామాంఢ్రి నాని, ఏఎంసీ డైరెక్టర్ బైరెత్తి సరోజినీ, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, పెంకే కోటేశ్వరరావు, బండారు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు కోసం వినూత్న రీతిలో ఆదివాసీల నిరసన



చీడికాడ (చైతన్యరథం): అసంపూర్తిగా ఉన్న రోడ్లు, వంతెనలు పూర్తి చేసి ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని అనకాపల్లి జిల్లాలో ఆదివాసీలు మంగళవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీలోని కోడపల్లి, రామన్నపాలెం బుచ్చిపాలెం, పూలగారువు గ్రామాలకు చెందిన ఆదివాసీలు మంగళవారం రామన్నపాలెం గెడ్డ వద్ద మెడకు ఉరితాళ్లు బిగించుకొని నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘాలు మద్దతు తెలిపాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి అసంపూర్తిగా ఉన్న రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

# నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం

**• రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం... తిరుమలలో కుండపోత... భక్తుల కష్టాలు**



విశాఖపట్నం (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అదే ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ రేపు మధ్యాహ్నానికి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా రూపాంతరం చెందుతుందన్నారు. ఆ తదుపరి 24 గంటల్లో మరింత బలపడేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులు రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. రేపు, ఎల్లుండి కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు, శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభావం చూపే జిల్లాల యంత్రాంగాన్ని అలెర్ట్ చేశామని ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న నిర్మాణాల వద్ద ఉండరాదని సూచించారు. లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదాన్నారు. రానున్న రెండు రోజులు వాతావరణం ఈ విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ వెల్లడించారు. నేడు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వచ్చే గురువారం బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి బారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నాటికి తిరుపతి(జి) చిలమనూరులో 79మిమీ, నెల్లూరు(జి) ఆత్మకూరులో 77.2మిమీ, తిరుపతి(జి) మన్నారుపోలూరులో 69.7మిమీ, గొల్లగుంటలో 68.5మిమీ, పాపమాంబాపురంలో 64.5మిమీ, కొండూరులో 63మిమీ, వెంకటగిరిలో 57మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు.

# రైతు సంక్షేమానికే తొలి ప్రాధాన్యంగా పనిచేయాలి

**•రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): రైతు సంక్షేమానికే తొలి ప్రాధాన్యంగా పనిచేయాలి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల నందిగాం మండల పరిధిలో తెంబూరు, దిమ్మడిజోలకు చెందిన తెలుగ్గుదేశం నాయకులకు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ఛైర్మన్లుగా, సభ్యులుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో వీరంతా మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి చేసిన సేవలు గుర్తించి తమకు పదవులు లభించాయని, ఛైర్మన్లుగా సభ్యులుగా నియామకానికి తమరు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి, లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాన్ని రైతతులకు వివరించాలి సూచించారు. ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహిస్తామని, సూక్ష్మపోషకాలను ఉచితంగా అందజేస్తామని అన్ని అంశాలు రైతులకు వివరించాలని సూచించారు. రైతులు మేలుచేసే విధంగా పీఏసీఎస్ ఛైర్మన్లు, సభ్యులు కృషి చేయాలని సూచించారు. పి.చంద్రశేఖర్‌రావు, బి.జగదీష్‌చంద్రగిరి, ఎం.అనంతయ్య, పి.అజయ్‌కుమార్, పి.ఉమాపతి, టి.వీరాస్వామని పీఏసీఎస్ ఛైర్మన్లు, సభ్యులుతో పాటు నందిగాం మండల నాయకులు అధిసంఖ్యలో వచ్చి గౌరవ మంత్రి వర్యులకు అభినందనలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చూసే టీడీపీలో చేరాం

**•వైసీపీకి చెందిన 100 కుటుంబాలు టీడీపీలో చేరిక**

**•సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలల్లోనే అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో మంజూరు చేయడంతో మేమంతా ఆనందం వ్యక్తం చేస్తున్నామని పార్వతీపురం మండలం కృష్ణపల్లి పంచాయతీ బండి దొర వలస గ్రామ ప్రజలు అన్నారు. మంగళవారం బండి దొర వలస గ్రామానికి చెందిన 100 కుటుంబాలు, రెడ్డి శ్రీనివాసరావు, తురుపాడ గణేష్, బలగ శంకర్రావు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎప్పుడూ గుర్తిస్తుందని, మీ అందరికీ సముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి అభివృద్ధి గతంలో మేము ఎప్పుడు చూడలేదని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేస్తున్న అభివృద్ధి పనులు ఎంతో సంతోషదాయకమని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టిడిపిలో మేమంతా చేరామని అన్నారు. ఆయన బాటలో నడుచుకొని మేమంతా మా గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బోను చంద్రమౌళి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ డివిజన్ క్రీడా పోటీలు ప్రారంభం



ఆనందపురం (చైతన్యరథం): ఆనందపురం ఉన్నత పాఠశాలలో విశాఖపట్నం డివిజన్ క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎంపికైన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులకు డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ఆనందపురం ఉన్నత పాఠశాలలో అండర్- 14, 17 బాలికల విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో, యోగా, చదరంగం, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ లో డివిజన్ పరిధిలోని సీతమ్మధార, చిన్న గదిలి, ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి అధిక ప్రాధాన్యత : ధూళిపాళ్ల

పొన్నూరు (చైతన్యరథం): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందన్నారు. సోమవారం పొన్నూరు మండలం మునిపల్లె గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 40 మంది రైతులకు తైవాన్ ఇంజిన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో యంత్ర పరికరాలను రైతులకు కాకుండా వైకాపా నేతలకే పంపిణీ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కొండవీటి కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

**● రూ.100 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర నివేదికను సీఎంకు అందించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రఖ్యాత చారిత్రక ప్రదేశమైన కొండవీడు కోటను అభివృద్ధి చేయడంద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ఎనలేని మేలు కలుగుతుందని, టెంపుల్ టూరిజానికి మంచి కేంద్రబిందువు కాగలదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తెలియచేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి, నియోజకవర్గ మరియు కొండవీడుకోట అభివృద్ధిపై చర్చించారు. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలను పొందుపరిచిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటి, ముఖ్యమంత్రికి అందించారు. గతంలో కొండవీడు కోట అభివృద్ధిపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి తెలియచేసిన అంశాలను సీఎంకు వివరించిన ప్రత్తిపాటి.. పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం చేపట్టిన ఎస్.ఏ.ఎస్.సీ.ఐ, స్వదేశీ దర్శన్ పథకాల్లో కొండవీడు ప్రాజెక్ట్ ను చేర్చడంలో ప్రత్యేక చొరవచూపాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతికి చేరువలోఉన్న ప్రముఖ ప్రాంతమైన కొండవీడు ఎకో టూరిజం అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని చెప్పిన ప్రత్తిపాటి.. కోట ప్రాశస్త్యం.. వైభవం.. భౌగోళిక పరిస్థితులు.. అభివృద్ధి అవకాశాలను వివరిస్తూ రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చి, కొండవీడును అసాంఘిక కార్యకలపాల అడ్డాగా మార్చిందని, దానివల్ల కోట ప్రాశస్త్యం, వైభవం మసకబారిందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. టీడీపీ హాయాంలో వేసిన ఘాట్ రోడ్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదని, వైసీపీహాయాంలో మొక్కుబడిగా ప్రారంభించిన పనులన్నీ కంపచెట్లు, రాళ్ల పాలయ్యాయని చెప్పారు. నియోజకవర్గ సమస్యల్ని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా రైతాంగానికి మేలు చేసే ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపునకు సరిపడా నిధులు కేటాయించి, నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం పెంపునకు సహకరించాలని ప్రత్తిపాటి సీఎంను కోరారు. నీటి లభ్యతతో నియోజకవర్గంలో ఉద్యాన పంటల సాగుపెరిగి, ఆదాయం సమకూరి రైతాంగానికి మేలు జరుగుతుందని. ఈ అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. టిడ్కో గృహాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తయిందని, రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గృహ ప్రవేశాల వేడుక నాటికి సర్వహంగులతో నివాసాల్ని సిద్ధం చేస్తామని ప్రత్తిపాటి సీఎంకు తెలియచేశారు. కంపెనీల హామీతో గతేడాది నియోజకవర్గ రైతాంగం విరివిగా పొగాకు సాగు చేసిందని, ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్ల ప్రక్రియ వల్ల అందరికీ న్యాయం జరగలేదని రైతాంగానికి న్యాయం చేయాలని సీఎంని కోరారు.

# రాష్ట్ర భవిష్యత్ లక్ష్యంగా మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

**● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్**



పెదకూరపాడు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సాగుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీని సందర్శించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో భేటీ అవుతూ ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్‌ల ఏర్పాటుపై, ఆధునిక వ్యవసాయ నైపుణ్యాల పెంపుపై చర్చించడం లోకేష్ దూరదృష్టిని ప్రతిబింబిస్తోందన్నారు. నూతన సాంకేతికతలను వినియోగించి రైతుల జీవిత స్థాయిని మెరుగుపర్చాలనే లోకేష్ దృష్టి రాష్ట్ర వ్యవసాయ రంగానికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. ప్రపంచస్థాయి విద్యా, సాంకేతిక సహకారంతో రాష్ట్ర యువతకు అవకాశాలు పెరిగి, ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ అగ్రి స్టేట్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్యాలు ఏర్పాటు చేయడంలో మంత్రి లోకేష్ చూపుతున్న చొరవకు ఆయన అభినందనలు తెలిపారు. లోకేష్ పర్యటనలతో రాష్ట్రం ప్రపంచస్థాయిలోనే ముందు ఉండేలా అభివృద్ధి చెందడానికి బాటలు వేస్తోందన్నారు. లోకేష్ రాష్ట్ర విద్యా, ఐటి శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేందుకు లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి ఉద్యోగులు రథచక్రాలు : కొమ్మాలపాటి శ్రీధర్

పల్నాడు (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల న్యాయ పరమైన డిమాండ్ లను పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. త్వరలో ఆర్టీసీ ఉద్యోగులు, మిగిలిన వారి సమస్యలు పరిష్కరించాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నారనీ, ఇప్పటికైనా వైసీపీ నేతలు అవాకులు,చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి స్వేచ్ఛగా పని చేస్తున్నారనీ, రాష్ట్రం పూర్తిగా లోటు బడ్జెట్ ఉన్నా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం చంద్రబాబు ఒక తలంపుతో ముందుకు వెళుతున్నారన్నారు. మా ప్రభుత్వ పాలనలో ఎక్కడా ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినవు,విధుల్లో నిర్ణయాలు స్వేచ్ఛగా తీసుకుంటారన్నారు. నవంబర్ 1 నుండి ఒక డీఏ ఇస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించటం, ఉద్యోగు సంఘాల నాయకులు వారి విధులకు ఆటంకం లేకుండా చూస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారనీ, ప్రభుత్వ



ఉద్యోగులే రాష్ట్ర అభివృద్ధికి రద చక్రాలు అనేది చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ భావన అని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నా ఉద్యోగుల బాగోగులే మా నాయకుడు చంద్రబాబుకి ముఖ్యమన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో ముందుకు వెళ్తున్నాం

**●మహిళల సమస్యల పరిష్కారానికి ప్రతి మంగళవారం 'మహిళా గ్రీవెన్స్ డే**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో మహిళల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో ముందుకు వెళ్తున్నామని, ఇందులో భాగంగానే ప్రతి మంగళవారం 'మహిళా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 'మహిళా గ్రీవెన్స్ డేను నిర్వహించి, వారి నుండి వినతి పత్రాలు స్వికరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రధానంగా కోబాల్ట్ పేట 6వ లైన్‌లో పీకల వాగు మీద అక్రమంగా ఇల్లు నిర్మించుకోవటం వలన మురుగునీరు ప్రవాహానికి అడ్డంకిగా ఉండటం వలన ఈ మురుగు నీరు తమ ఇళ్ళలోకి చేరుతుందని, దీని చర్యలు తీసుకోవాలని కొంతమంది మహిళలు వినతిపత్రం అందజేశారు. కొంతమంది విభిన్న ప్రతిభావంతులు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు, కన్నావారితోటలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆషా అనే మహిళా తానూ సైబర్ నేరగాళ్ల బారిన పడి సుమారు రూ.60 వేలు మోసపోయానని, అదే విధముగా కొంతమంది తమ వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... సమాజంలో మహిళలు తరచుగా చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటారు. వారికోసం ఒక ప్రత్యేక రోజు, ఒక సమస్యలను వినిపించే వేదిక అవసరం ఉంది. మహిళల సమస్యలు పరిష్కరించటమే నమ్మకాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిగా, మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం నా బాధ్యతగా భావిస్తున్నాను. అందుకే ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా 'మహిళా గ్రీవెన్స్ డే' నిర్వహిస్తూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు వివిధ రకాల సమస్యలతో ముందుకు వస్తున్నారని, ముఖ్యంగా కుటుంబ వివాదాలు, మోసాలు, చైన్ స్నాచింగ్‌లు, సైబర్ క్రైమ్స్ వంటి విషయాలలో వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందజేసి పరిష్కారం తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహిళా ఆరోగ్య సంరక్షణ, ఎంపవర్మెంట్ దిశగా కూడా పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. "ప్రతి డివిజన్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి మహిళల ఆరోగ్యంపై దృష్టి పెడ్తున్నాం. అలాగే వివిధ కంపెనీలు, విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. మహిళా స్వావలంబన కోసం ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా కూడా చర్చలు కొనసాగుతున్నాయి," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# నరసరావుపేటలో "విజన్ 2047" విద్యార్థులతో భారీ ర్యాలీ : ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం): ఈ నెల 23న నరసరావుపేటలో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను ప్రచారం చేయడానికి కళాశాల విద్యార్థులతో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సారథ్యంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఆధ్వర్యంలో జరగనుంది. నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో విద్యాసంస్థల డైరెక్టర్లు విజన్ 2047 గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "విజన్ 2047 రాష్ట్రాన్ని 2047 నాటికి సంపన్న, ఆరోగ్యవంత, సుఖవంత రాష్ట్రంగా మార్చే లక్ష్యం. ఇది ప్రధాని నరేంద్ర మోదీ విక్సిత్ భారత్ 2047తో సమన్వయంగా పనిచేస్తుంది. జీరో పేదరికం, 100% సాక్షరత సాధించడం లక్ష్యాలు. ఏఐ, డీప్ టెక్, ఉపాధి సృష్టి ద్వారా ఈ లక్ష్యాలను సాధిస్తాం. యువత, విద్యార్థులు ఈ ప్రక్రియలో కీలకం" అని తెలిపారు. ఈ సమావేశంలో విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన MoUను ప్రస్తావించారు. అక్టోబర్ 14న కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, రూ.87,520 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏఐ పవర్డ్ డేటా సెంటర్ స్థాపించబడనుంది. ఇది 5,000-6,000 నేరుగా, 20,000-30,000 మొత్తం ఉద్యోగాలను సృష్టిస్తుంది. "ఈ డేటా సెంటర్ విశాఖను గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో ఏఐ ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయి" అని ఎమ్మెల్యే వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు ర్యాలీకి సహకరిస్తామని, విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు.

# అమరవీరులైన పోలీసులకు నా జోహార్లు : పల్లె సింధూరరెడ్డి

● అహర్నిశలు శ్రమిస్తూ సేవలు అందిస్తున్న పోలీసులందరికీ సెల్యూట్ చేస్తున్నా




పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆఫీస్ ఆవరణంలో మంగళవారం ఏర్పాటుచేసిన 2025 పోలీసుల అమరవీరుల దినోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు స్థానిక డీఎస్పీ విజయకుమార్ ఇతర డీఎస్పీలు, సీఐ, ఎస్ఐ, పోలీసు అధికారులు మరియు అమరవీరుల పోలీసుల కుటుంబాలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 2025 పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అమరవీరుల కుటుంబాలు, పోలీస్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... ప్రజల రక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీస్ యోధుల సేవలకు, ఉన్నత త్యాగాలకు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. వారికి నా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున నేను చేతులెత్తి ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నాను. ప్రజల రక్షణలో భాగంగా ధన, మాన, ఆస్తుల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని వారికి ఎల్లపుడు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరులైన పోలీసు కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబాలను ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సమీక్ష



మడకశిర (చైతన్యరథం): మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, భారతదేశ తొలి దళిత ఉపప్రధాని డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలకు రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయేలా ఒక సువర్ణ అధ్యాయంలా మిగిలిపోవాలని, దీనికి మడకశిర నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు సహకరించాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలోని తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి తొలుత టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ... అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరవుతారు. రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా సహాయసహకారాలు అందించాలి. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతిఒక్కరు రానున్న రోజుల్లో భారీఎత్తున జరగనున్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కూడా అదే స్ఫూర్తితో సహకరించాలి. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు అన్ని వర్గాలు తప్పకుండా హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఆముదాల గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, రోడ్డు, నీటి సదుపాయం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజలు ఎవరూ మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు పడకూడదని, దీనికోసం అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, విజన్ – 2047కు అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే విధానాలను గ్రామీణ ప్రజలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు అధికారులు పాల్గొన్నారు.

# కదిరి పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కదిరి (చైతన్యరథం): పట్టణంలోని మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ట్యాక్సీ స్టాండ్‌ను ఆడపిల్లల భద్రత కోసం మరో దగ్గరకు తరలించాలని అధికారులకు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గర్ల్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న ట్యాక్సీ స్టాండ్‌ను ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ట్యాక్సీ స్టాండ్‌లను కదిరి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ట్యాక్సీ వాహనదారులందరూ స్టాండ్ అక్కడ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తగు సూచనలు చేశారు. పట్టణానికి నలువైపుల కూరగాయల మార్కెట్‌లు ఉండేలా మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి తగు స్థలం ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. పట్టణంలో కొలిమి మార్కెట్ దగ్గర జనవాసాల్లో, ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా మటన్ మార్కెట్ వ్యాపారస్తులతో మాట్లాడి జంతు వధశాల ఊరి బయట ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆర్టీసీ డీఎం మైనుద్దీన్, పట్టణ సీఐ నారాయణ రెడ్డి, ఎంఈఓ చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విజన్ ప్లాన్‌పై ఎమ్మెల్యే సొంగా రోషన్ సమీక్ష

చింతలపూడి (చైతన్యరథం): నియోజకవర్గంలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశించారు. కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన విజన్ ప్లాన్ కార్యక్రమంలో అధికారులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్‌పై దిశా నిర్దేశం చేశారు. మొదటి సంవత్సరం 6 ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామికా భివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మంచి అవకాశాలున్నాయని, వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా చింతలపూడి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడంతోపాటు పర్యాటకులు బస చేసేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచే విధంగా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం

●రాష్ట్ర రవాణా, యువజనన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): మండలంలోని దిగువ అబ్బవరం గ్రామం, నక్కవాండ్లపల్లె ప్రజలకు శాశ్వత త్రాగునీటి బోర్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నూతన మోటార్ బిగించి గ్రామానికి నీటిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... నక్కవాండ్లపల్లె గ్రామ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి డి.అబ్బవరం గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు సుబ్బయ్య నాయుడు పలువురు మండల గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చవలమూడి మేఘనను కిమ్స్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



నెల్లూరు (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలై కిమ్స్‌లో చికిత్స పొందుతున్న, చవలమూడి మేఘనను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నెల్లూరులోని కిమ్స్‌లో మంగళవారం పరామర్శించారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి మండలం, దూబుగుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, చవలమూడిబాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై, కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దూబు గుంటకు వెళు తుండగా, మార్గమధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, గత బుధవారం సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో ప్రమాదంలో చవలమూడీ బాబు, (34)మమత, (27)మరియు వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. మేఘనకు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘనకు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కిమ్స్‌లో మేఘనను పరామర్శించి ఎమ్మెల్యే వారి బంధువులతో మాట్లాడుతూ పాపకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మృతుల కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తానన్నారు. అదేవిధంగా బోర్ వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేయించి, ఇన్సూరెన్స్ వచ్చేలాగా చూస్తాను అని తెలిపారు. పాపను జాగ్రత్తగా చూసుకోవాలని బంధువులకు తెలిపారు.

# కాలువల మరమ్మతులకు రూ.450 కోట్లు మంజూరు

● యర్రగొండపాలెంలో గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల (చైతన్యరథం): దోర్నాల మండలం కటకానపల్లి సమీపంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్కు గండి పడింది. దీంతో వరద నీరు పంట పొలాల్లోకి చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సమాచారం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ సభ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు స్థానిక నాయకులతో కలిసి సోమవారం గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. మరమ్మతులు చేపట్టేందుకు సీఎం చంద్రబాబు రూ.456 కోట్లు నిధులు మంజూరు చేశారని, త్వరలో పనులు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ఆలయ బంగారం మాయం కేసులో కొత్త మలుపు

## - కేరళ హైకోర్టు సీరియస్

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో గర్భగుడి ద్వారపాలక విగ్రహాలకు ఉన్న బంగారు తాపడాల బరువులో తేడా ఉండటంపై ఇప్పుడు తీవ్ర దుమారం రేగుతోంది. ఈ వివాదంలో కుట్ర జరిగిందన్న అనుమానాలు వెల్లువెత్తుతుండగా, కేసులో కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తుల మద్దతు ఉందని కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. దర్యాప్తు వేగవంతంగా, కచ్చితంగా జరగాలని కోరుతూ హైకోర్టు సిట్‌ను నియమించింది.

జస్టిస్ రాజా విజయరాఘవన్ – జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం మార్గనిర్దేశనం ఇచ్చింది. మంగళవారం సిట్ తమ తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. దర్యాప్తు గోప్యతకు భంగం కలగకూడదన్న ఉద్దేశంతో, హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త పిటిషన్‌లో ఉన్నికృష్ణన్ పొట్టి మరియు స్మార్ట్ క్రియేషన్స్ సంస్థను తప్పించి, బదులుగా రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను పక్షంగా చేర్చాలని పేర్కొంది.

అంతేకాదు, దొంగతనం జరిగిన సమయంలో దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న నిర్ణయాలు అనుమానాస్పదంగా ఉన్నాయని హైకోర్టు స్పష్టం చేసింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్రమైన అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఉన్నికృష్ణన్‌కి అనుకూలంగా తీసుకున్న చర్యలను తేలికగా తీసుకోలేమని కోర్టు వ్యాఖ్యానించింది.

గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ముడిపడి ఉన్న కుట్రలను పూర్తిగా పరిశీలించాలని సిట్‌కు ధర్మాసనం ఆదేశించింది. సుమారు 500 గ్రాముల బంగారం ఎక్కడికి వెళ్లిందో దేవస్థానం అధికారులకే తెలిసే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఉన్నికృష్ణన్ పొట్టి నిజాయతీపై కోర్టు గంభీరమైన అనుమానం వ్యక్తం చేస్తూ, అన్ని సంబంధిత పత్రాలను పరిశీలించి తుది నివేదిక సమర్పించాల్సిందిగా సూచించింది. ఇది కేవలం కేరళ పోలీసుల ప్రతిష్ఠకే కాకుండా, హైకోర్టు నమ్మకానికి సంబంధించినదని బెంచ్ స్పష్టం చేసింది.

ఇదిలా ఉండగా, ప్రస్తుతం దేవాలయంలో విలువైన వస్తువుల లెక్కింపు పనిచేయడం కొనసాగుతోంది. ఈ ప్రక్రియ రిటైర్డ్ జడ్జి జస్టిస్ కేటీ శంకరన్ నేతృత్వంలో జరుగుతోంది. విజిలెన్స్ కమిటీ నివేదిక ఆధారంగా హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో బెంగళూరులోని ఉన్నికృష్ణన్ పొట్టి స్నేహితుడు అనంత సుబ్రహ్మణ్యన్‌ను సోమవారం కేరళకు తీసుకువచ్చి సిట్ ప్రశ్నించింది. ఆయన పేరు కూడా విజిలెన్స్ నివేదికలో ఉన్నట్లు వెల్లడైంది.

**అసలు వివాదం ఏంటి?**

2019లో శబరిమల ఆలయంలో గర్భగుడి ముందు ఉన్న ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూతను తొలగించారు. మరమ్మత్తుల కోసం తాపడాలను తీసివేసిన దాత ఉన్నికృష్ణన్ పొట్టి, వాటిని కొత్త బంగారు పూతతో తయారు చేయిస్తానని చెబుతూ చెన్నైలోని ఓ కంపెనీకి అప్పగించారు. తొలగించినప్పుడు ఆ తాపడాల బరువు 42.8 కిలోలుగా రికార్డుల్లో ఉంది. అయితే, చెన్నై కంపెనీ వాటిని అందుకున్నప్పుడు బరువు కేవలం 38.28 కిలోలు మాత్రమే ఉన్నట్లు పేర్కొంది – అంటే మధ్యలో 4.524 కిలోల బంగారం గల్లంతయ్యింది.

అంతేకాదు, ఆలయం నుంచి తీసిన తాపడాలను కంపెనీకి అందించడానికి 40 రోజుల ఆలస్యం జరగడాన్ని కూడా హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. తిరిగి వాటిని అమర్చే సమయంలో బరువును ఎందుకు సరిచూడలేదని కోర్టు ప్రశ్నించింది. ఈ వివరాలపై అనేక అనుమానాలు తలెత్తిన నేపథ్యంలో హైకోర్టు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.

ఈ కేసు కేవలం బంగారం నష్టానికి సంబంధించినదేగాక, దేవస్థాన పరిపాలన, ప్రభుత్వ నైతిక బాధ్యత, ప్రజల నమ్మకం అన్నింటిపై ప్రభావం చూపుతుంది. కేసు తదుపరి విచారణ వచ్చే నెలలో జరుగనుంది.



# బోనస్ రాలేదని టోల్ ఫ్రీ!

### రెండు గంటలపాటు

### ఉచితంగా వాహనాల రాకపోకలు


*దీపావళి బోనస్ తక్కువగా ఇచ్చారని నిరసనగా టోల్ సిబ్బంది విధులను బహిష్కరించడంతో ఉత్తరప్రదేశ్‌లోని ఫతేహాబాద్ టోల్ ప్లాజా వద్ద అరుదైన ఘటన చోటుచేసుకుంది. టోల్ గేట్లను స్వయంగా తెరిచిన సిబ్బంది వాహనాలను ఉచితంగా వెళ్లనివ్వడంతో రెండు గంటలపాటు టోల్ ఛార్జీలు వసూలు చేయలేకపోయారు. ఆగ్రా–లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న ఈ టోల్ ప్లాజాను శ్రీ సైన్ అండ్ డాటర్ కంపెనీ నిర్వహిస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న 21 మంది సిబ్బందికి సంస్థ రూ.1,100 చొప్పున బోనస్ మంజూరు చేసింది. దీన్ని తక్కువగా ఉందని భావించిన సిబ్బంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం ఉదయం ఆందోళనకు దిగారు. టోల్ గేట్లు ఎత్తివేసి వేలాది వాహనాలు రుసుము లేకుండా వెళ్లేందుకు అనుమతించారు. ఈ పరిణామాలపై స్పందించిన మేనేజ్‌మెంట్, ఇతర టోల్ ప్లాజాల నుంచి సిబ్బందిని తరలించి కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నించినా, ఆందోళనలో ఉన్న సిబ్బంది వారిని అడ్డగించారు. దీంతో సంఘటనా స్థలంలో ఉద్రిక్తత నెలకొంది.*

*సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని పరిస్థితిని శాంతింపజేశారు. అనంతరం మేనేజ్మెంట్, ఉద్యోగుల మధ్య జరిగిన చర్చల అనంతరం 10 శాతం వేతన పెంపు హామీ ఇచ్చిన తరువాత ఆందోళన విరమించబడింది. ఈ నిరసన ప్రభావంగా దాదాపు రెండు నుంచి మూడు గంటల పాటు వాహనాల రాకపోకలు పూర్తిగా ఉచితంగా సాగాయి.*

### దీపావళి శుభాకాంక్షలతో మోదీ లేఖ..

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి!

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. ఈ సందేశంలో మోదీ ధర్మ విజయాన్ని, ఉగ్రవాదంపై ప్రతీకారాన్ని, మరియు వికసిత భారత్ పట్ల దేశం చేస్తున్న ప్రయాణాన్ని స్పష్టంగా వివరించారు.



ఈ సందర్భంగా ఆయన పేర్కొన్న ముఖ్యమైన విషయం "ఆపరేషన్ సిందూర్"కు శ్రీరాముడే స్ఫూర్తి అని.

"శ్రీరాముడు ధర్మాన్ని కాపాడేందుకు ఎలా పోరాడాడో, మన సైన్యం కూడా అదే ధైర్యంతో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొంది. భారత ధర్మాన్ని రక్షించడమే కాకుండా, పహల్గాం ఉగ్రదాడికి గట్టి ప్రతీకారం కూడా తీసుకుంది" అని మోదీ అన్నారు.

మోదీ వ్యాఖ్యానంలో మరో విశేషమైన అంశం "ఇది అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత మనకు వచ్చిన రెండో దీపావళి. దీని వెనుక ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను మర్చిపోలేం" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ దీపావళి మరొక ప్రత్యేకతను కూడా మోదీ వివరించారు. మావోయిస్టుల నియంత్రణ నుంచి విముక్తి పొందిన అనేక మారుమూల జిల్లాల్లో దీపాల వెలుగులు తొలిసారిగా వెలిగినట్టు తెలిపారు. "హింసా మార్గాన్ని విడిచి, రాజ్యాంగంపై నమ్మకంతో ప్రజల జీవన స్రవంతిలోకి వచ్చిన అనేక మందిని మనం ఇటీవల చూశాం. ఇది దేశానికి గొప్ప విజయం," అని ప్రధాని అభిప్రాయపడ్డారు.

**లేఖలో ప్రజలకు ఆరోగ్యంపై, ఆచరణాత్మకమైన జీవనశైలిపై పిలుపునిచ్చారు.**

ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకోవాలని, యోగాను ప్రతి ఒక్కరూ అభ్యసించాలనీ, పరిశుభ్రతను పాటించాలనీ సూచించారు. అంతేకాక, స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని భాషలను గౌరవించాలనీ మోదీ కోరారు. జీఎస్టీ రేట్ల తగ్గింపును ప్రస్తావిస్తూ, "ఇది ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వినియోగదారుల ఖర్చును తగ్గించడంలో కీలకంగా మారుతుందని" ప్రధాని అన్నారు.

# బీహార్‌లో ప్రతిపక్ష అభ్యర్థులపై భాజపా ఒత్తిడి?

## - ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు



బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండగా రాజకీయ వాతావరణం తీవ్ర ఉద్రిక్తతకు గురైంది. జన్సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ భాజపా పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను బెదిరించి, ఒత్తిడికి గురిచేసి, నామినేషన్లను ఉపసంహరించుకునేలా భాజపా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దానాపుర్, గోపాల్గంజ్, బ్రహ్మపుర్ వంటి కొన్ని నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులు భయంతో నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో గుజరాత్‌లో జరిగిన సూరత్ ఘటనను బిహార్‌లో పునరావృతం చేసేందుకు భాజపా ప్రయత్నిస్తున్నట్లు ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 400 సీట్లు సాధిస్తామని గర్వంతో ప్రకటించినప్పటికీ, వాస్తవంలో 240 సీట్లకు పరిమితమైందని, అయినప్పటికీ తమ వైఫల్యాన్ని అంగీకరించకుండా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడం భయంకరమని తెలిపారు. ఇదే నేపథ్యంలో భాజపా అభ్యర్థుల ఒత్తిడిపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించి, అభ్యర్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ కిశోర్ విజ్ఞప్తి చేశారు. బిహార్‌లో 243 అసెంబ్లీ స్థానాల కోసం వచ్చే నెల 6, 11 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల పోటీ సడలకుండా సాగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# ఫోన్ వాడాడని విద్యార్థిపై ఉపాధ్యాయుడు దాడి



కర్ణాటకలోని శ్రీ గురు తిప్పేస్వామి ఆలయంలోని రెసిడెన్షియల్ వేద పాఠశాలలో దొంగతనం చేసినట్లుగా అనుమానించి ఒక ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిపై తీవ్ర హింస చేశాడు. ఫోన్ వాడాడనే కారణంతో సంస్కృత ఉపాధ్యాయుడు వీరేష్ హిరేమత్ ఆగ్రహంతో ఆ విద్యార్థిని కింద పడేసి పలు సార్లు కాలితో దాడి చేశాడు. విద్యార్థి తీవ్ర గాయాలపాలవ్వడంతో ఆలయ కార్యనిర్వాహక అధికారి గంగాధర్ ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. దాడి సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడే కోసం ఫోన్ ఉపయోగిస్తున్న సమయంలోనే ఉపాధ్యాయుడు దాడికి దిగినట్లు గుర్తించారు. ప్రస్తుతం దోషి ఉపాధ్యాయుడు పరారీలో ఉన్నారని, అతడిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి లక్ష్మి తీవ్ర స్పందన చూపుతూ దోషిగా నిరూపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, వేద పాఠశాల నిర్వాహకులను వేడుకుని ఈ ఘటనకు సంబంధించి వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# పుతిన్‌తో ట్రంప్ భేటీ లేనట్టే?

## ఇరుదేశాల విదేశాంగ మంత్రుల భేటీ వాయిదాతో అస్పష్టత



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి భేటీకి సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. హంగరీలోని బుడాపెస్ట్ దీనికి వేదికగా నిర్ణయించారు. అయితే, ఈ సమావేశం వాయిదా పడనున్నట్టు తెలుస్తోంది. ఈమేరకు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇరుదేశాల అధ్యక్షుల సమావేశానికి ముందు.. అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లావ్రోవ్‌ల మధ్య సమావేశం జరగాల్సిఉంది. అయితే, ఇది నిరవధికంగా వాయిదా పడిందని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. అధ్యక్షుల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లలో భాగంగా నిర్మాణాత్మక చర్చలు జరిపేందుకుగాను వీరు భేటీ కావాల్సిఉందని రష్యా తెలిపింది. ఈ సమావేశం నిలిచిపోవడానికి గల కారణాలు స్పష్టంగా తెలియలేదు. ఈ క్రమంలోనే రూబియో, లావ్రోవ్‌లు సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధానికి శాశ్వత పరిష్కారం ఇచ్చేందుకు.. రష్యా, అమెరికాల మధ్య సహకారానికి సంబంధించి ఈ భేటీ ప్రాముఖ్యతను రూబియో చెప్పినట్టు స్టేట్ డిపార్ట్మెంట్ తెలిపింది. అయితే, ఉక్రెయిన్ వివాదం శాంతియుతంగా పరిష్కరించే విషయంపై వీరి మధ్య బేదాభిప్రాయాలు వెలువడినట్లు వర్గాలు తెలిపాయి.

దీంతో ట్రంప్– పుతిన్‌లు వచ్చేవారం భేటీకి సంబంధించి రూబియో సిఫార్సు చేసేందుకు అయిష్టంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇరుదేశాల మంత్రులు ఈవారంలో మళ్లీ మాట్లాడుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఫోన్ కాల్స్‌పై క్రెమ్లిన్ స్పందించింది. ట్రంప్, పుతిన్ భేటీకి సంబంధించి ఇరుదేశాల మంత్రుల మధ్య నిర్మాణాత్మకమైన చర్చలు జరిగాయని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే అంశంపై ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. అవి ఫలించడం లేదు.

ఇప్పటికే ఇరు దేశాధినేతలతో ట్రంప్ మాట్లాడినప్పటికీ ఏ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఇటీవల పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఆ సమయంలోనే హంగరీలో మరోసారి భేటీ అవ్వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. ఈ సంభాషణ జరిగిన మరుసటి రోజే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. జెలెన్‌స్కీతో చర్చలు సానుకూలంగా జరిగాయని ట్రంప్ తెలిపారు.

# జపాన్‌కు తొలి మహిళా ప్రధాని

## - పీఎంగా లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు తకైచి ఎన్నిక



జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేత సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచిని ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికిముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితోపాటు మరో ముగ్గురు. అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. నేడు పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ– జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాను తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారానుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన మోదీ ..**

జపాన్ తొలి మహిళా ప్రధానిగా ఎన్నికైన సనే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్–జపాన్ల ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తకైచితో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సులు విషయంలో ఇరుదేశాల బంధాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

### ఉన్నతస్థానాలు శ్వేతజాతీయులకే..

# ట్రంప్ నామినీ విద్వేష వ్యాఖ్యలు

## భారతీయులపై విషంగక్కిన ఇంగ్రాసియా



ఆఫీస్ ఆఫ్ స్పెషల్ కౌన్సిల్‌గా ట్రంప్ ప్రతిపాదించిన నామినీ పాల్ ఇంగ్రాసియా భారతీయులపై విషంగక్కారు. భారతీయులను ఉద్దేశించి పాల్ ఇంగ్రాసియా జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. పాల్ ఇంగ్రాసియా తోటి రిపబ్లికన్లతో చాటింగ్ చేస్తూ భారతీయులను నమ్మకూడదంటూ.. వారిని ఎన్నటికీ మార్చలేమని వ్యాఖ్యానించారు. దేశంలోని ఉన్నత నాయకత్వస్థానాల్లో శ్వేత జాతీయులు మాత్రమే ఉండాలని పేర్కొన్నారు. నల్ల జాతీయుల విషయంలో తనకు అప్పుడప్పుడు నాజీ తరహా ఆలోచనలు వస్తుంటాయన్నారు. దీనికి సంబంధించిన చాట్ లీక్ అవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే భారతీయ–అమెరికన్, ప్రముఖ వ్యాపారవేత్త, రిపబ్లికన్ పార్టీ నేత వివేక్ రామస్వామిని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. నల్లజాతీయులను ఉద్దేశించి ఆయన చేసిన పలు విమర్శనాత్మక వ్యాఖ్యలు కూడా లీక్ అయ్యాయి. అమెరికా ఎన్నికలకు ముందు 2024 మేలో జార్జియాలో నియమించుకున్న ట్రంప్ ప్రచార సిబ్బందిని కేవలం మైనారిటీ ఓటర్లను ఆకర్షించడం కోసమే అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన చాట్స్ లీక్ అవడంతో పాల్ ఇంగ్రాసియాపై పలువురు నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. వివేక్ రామస్వామి ఒహాయోలో ఆగస్టు 9, 1985లో జన్మించారు. ఆయన సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా అభివర్ణించుకుంటారు. హార్వర్డ్ నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. యేల్ లా స్కూల్లో ఉన్నతవిద్యను పూర్తి చేశారు. విద్యాభ్యాసం అనంతరం సొంతంగా బయోటెక్ సంస్థను స్థాపించారు. 2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం ట్రంప్‌కు పోటీగా నిలిచారు. అయితే, సరైన మద్దతు లభించకపోవడంతో రేసు నుంచి వైదొలిగారు. నవంబర్ 2026లో జరగనున్న ఒహాయోనుంచి గవర్నర్ ఎన్నికల్లో వివేక్ పోట చేయనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో సొంత పార్టీకి చెందిన నేతలనుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం.

# వైట్‌హౌస్ ఈస్ట్‌వింగ్ కూల్చివేత

## అమెరికా అధ్యక్షుడి కలల ప్రాజెక్టు నిర్మాణానికి ఏర్పాట్లు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలల ప్రాజెక్టు.. బాల్రూమ్ నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వైట్‌హౌస్‌లో ఈస్ట్ వింగ్‌లో కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. స్వయంగా ట్రంపే ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. సోమవారం ఈస్ట్‌వింగ్ ప్రవేశ ద్వారం, కిటికీలను సిబ్బంది కూల్చేశారు. శ్వేతసౌధంలో 25కోట్ల అమెరికన్ డాలర్ల వ్యయంతో ట్రంప్ ఈ బాల్రూమ్ (నృత్యశాల) నిర్మిస్తున్నారు. వైట్ హౌస్‌లో ట్రంప్ చేపట్టనున్న అతిపెద్ద నిర్మాణ కార్యక్రమం ఇది. దీన్ని ఈస్ట్‌వింగ్ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ఇక్కడ 999మంది కూర్చొనేందుకు వీలుగా ప్లాన్ చేశారు. ఈ బాల్రూమ్ నిర్మాణం 150 ఏళ్లకు పైగా అమెరికా అధ్యక్షుల కల అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో తన సొంత డబ్బును పెట్టుబడిగా పెట్టినట్టు తెలిపారు. దీనికి సంబంధించి అమెరికన్ పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ఖర్చు ఉండదన్నారు. ఇక, ఈ నిర్మాణం కోసం అనేకమంది ఉదార దేశభక్తులు, గొప్ప అమెరికన్ కంపెనీలు స్వతహాగా నిధులు సమకూరుస్తున్నాయన్నారు. ఇది వైట్ హౌస్ నిర్మాణానికి అనుసంధానంగా ఉన్నప్పటికీ.. దీనికి శ్వేతసౌధంతో సంబంధం లేదని తెలిపారు. వైట్‌హౌస్ రెండు శతాబ్దాలుగా అమెరికా అధ్యక్షుడి చారిత్రక నివాసంగా ఉంది. ఈస్ట్ వింగ్‌ను 1902లో నిర్మించారు.

# రష్యాను ఓడించడం కష్టమే!

## డొనెట్స్క్‌పై జెలెన్‌స్కీతో చర్చించలేదు: ట్రంప్



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తోన్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దీనిపై ఇప్పటికే ఆయన పలుమార్లు ఇరు దేశాధినేతలతో మాట్లాడినా కాల్పుల విరమణ ఒప్పందం కుదరలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాను ఉక్రెయిన్ ఓడించగలదని తాను నమ్మినప్పటికీ.. ఇప్పుడు అది సాధ్యమయ్యేలా కన్పించట్లేదని అగ్రరాజ్య అధ్యక్షుడు అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమవుతోన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. “వారికి (ఉక్రెయిన్‌ను ఉద్దేశిస్తూ) గెలిచే అవకాశముంది. కానీ, వారు గెలుస్తారని నేను అనుకోవడం లేదు” అని వైట్ హౌస్‌లో ట్రంప్ విలేకరులతో అన్నారు. యుద్ధం అనేది చాలా అనూహ్యమైన విషయమని.. అందులో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని పేర్కొన్నారు. యుద్ధం ముగించేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిపారు. ఆ డీల్ జరిగితే చాలా మంచిదని, లేదంటే ప్రజలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.

**డొనెట్స్క్ గురించి మాట్లాడలేదు..**

ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ.. ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో డొనెట్స్క్ అంశం చర్చకు వచ్చినట్టు కథనాలు వెలువడ్డాయి. పుతిన్ డిమాండ్ చేస్తున్నట్టు డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలని జెలెన్ స్కీకి ట్రంప్ సూచించారన్నది ఆ కథనాల సారాంశం. అయితే, ఆ వార్తలను ట్రంప్ తాజాగా తోసిపుచ్చారు. తమ భేటీలో డొనెట్స్క్ అంశం చర్చకు రాలేదని వెల్లడించారు. ఇక అమెరికా అందించే ఆయుధాలకు కీవ్ చెల్లింపులు చేస్తోందని ట్రంప్ తెలిపారు.

# సెమీస్ రేస్‌లో నిలవాలంటే.. గెలవాల్సిందే

**మహిళల వన్డే వరల్డ్ కప్‌లో నేడు కివీస్‌తో భారత్ కీలక పోరు**




మహిళల వన్డే వరల్డ్ కప్ 2025లో భారత మహిళల జట్టు శుభారంభం చేసినా, మిడిల్ స్టేజ్‌లో తడబడుతోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఘనవిజయం సాధించిన హర్మన్ ప్రీత్ సింగ్ సేన, ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్లలో ఓటమి పాలై సెమీఫైనల్ ఆశలకు గట్టి దెబ్బ తీసుకుంది.

ప్రస్తుతం భారత జట్టు పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. టాప్ 3 జట్లు – ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీస్‌కు అర్హత సాధించాయి. మిగిలిన ఒక్క స్థానం కోసం పోటీ తీవ్రంగా మారింది. భారత్‌కు ఇప్పుడు ఎలాంటి కాలిక్యులేషన్‌ల్లా అవసరం లేకుండా నేరుగా సెమీస్ చేరాలంటే – మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలుపే ఒకే మార్గం!

ఈ నేపథ్యంలో, గురువారం నవీ ముంబయి వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న మ్యాచ్ భారత్‌కి నిజమైన చావోరేవో పోరాటం. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండానే సెమీస్‌కి చేరాలంటే – ఇది 'మస్ట్ విన్' మ్యాచ్

ప్రస్తుతం న్యూజిలాండ్ కూడా భారత్‌తో సమానంగా 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. అంటే ఈ మ్యాచ్ ఓడిన జట్టు టోర్నీ నుంచి తక్కువగా అవకాశాలతో నిష్క్రమించనుంది. టాప్ 4లో చోటు సంపాదించాలంటే ఎవరిదైనా ఇప్పుడు ఒక్కటే లక్ష్యం – గెలుపు.

**గత రికార్డులు చూస్తే..**

భారత్ వేదికగా ఈ రెండు జట్లు ఇప్పటివరకు 23 వన్డేలు ఆడగా, టీమిండియా 12, కివీస్ 10 విజయాలు సాధించాయి. ఒక మ్యాచ్ ఫలితం తేలకుండా ముగిసింది. మొత్తంగా 57 వన్డేల్లో న్యూజిలాండ్ 34, భారత్ 22 మ్యాచ్లు గెలిచాయి. గత ఐదు మ్యాచ్‌ల్లో భారత్ 3, కివీస్ 2 మ్యాచ్‌ల్లో విజయం సాధించడం భారత్‌కు కొంత బలాన్నిస్తుంది.

**బౌలింగ్ మెరుగు పడితేనే..**

భారత్ బ్యాటింగ్ ఫార్మ్‌ను నిలబెట్టుకుంటోంది. కానీ బౌలింగ్ మాత్రం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. గత మూడు ఓటముల్లో బ్యాటర్లు స్కోరు చేయగలిగినా, బౌలర్లు ప్రత్యర్థిని నిలువరించలేకపోయారు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో 331 పరుగుల టార్గెట్‌ను కూడా కాపాడుకోలేకపోవడం గమనార్హం. ముఖ్యంగా క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా వంటి కీలక బౌలర్లు రెండు మ్యాచ్లలో వికెట్ కూడా తీయలేకపోవడం దురదృష్టకరం.

ఇక రేణుకా సింగ్ వంటి పేసర్లు పరిమిత రన్లు ఇచ్చినప్పటికీ, కీలక బ్రేక్‌త్రూస్ ఇవ్వలేకపోయారు. దీంతో టీమ్ మేనేజ్‌మెంట్ ముందు రొటేషన్, లేదా బౌలింగ్ లైన్‌అప్‌లో మార్పులు చేయాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది.

**చివరి దశకు సమరం**

మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బౌలింగ్, బ్యాటింగ్ రెండూ సమన్వయంగా పని చేస్తేనే సెమీస్ టికెట్ భారత జట్టు ఖాతాలో పడే అవకాశముంది. ఒక్క పరాజయం కూడా నాకౌట్‌కు దారి తీస్తుంది.

ఫిట్‌నెస్, ఫారమ్, ఫోకస్ – మూడు అంశాల్లో కూడా పూర్తి స్థాయి కట్టుదిట్టంగా ఉండాల్సిన సమయం ఇది. హర్మన్ ప్రీత్ సేన ఎంతవరకూ పోరాడగలదో చూడాల్సిందే!

# ఆసియా కప్ గెలిచినా ట్రోఫీ మిస్!

**- నఖ్వీపై బీసీసీఐ ఫైర్**

ఆసియా కప్ గెలిచి భారత్ కు గౌరవం తీసుకురాగా.. విజయానంతరం 20 రోజులు గడిచినా, టీమ్‌ఇండియా చేతిలో ఇప్పటికీ ట్రోఫీ లేదు! మెడల్స్ కూడా లేవు. కారణం? భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త వాతావరణం... అలాగే పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ మోసిన్ నఖ్వీ వ్యవహార శైలి.

ఫైనల్ ముగిసిన తర్వాత, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో, బోర్డర్ పార చేసిన రాజకీయం ఇప్పుడు క్రికెట్ స్టేజి మీద ఆడుతోంది. పీసీబీ చైర్మన్‌గాను, ఏసీసీ అధ్యక్షుడిగానూ ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి భారత క్రికెటర్లు స్పష్టంగా నిరాకరించారు. దీంతో ట్రోఫీ, మెడల్స్ అన్నీ తనతోపాటు తీసుకెళ్లిపోయారు నఖ్వీ.

ఇక్కడితో విషయం ఆగలేదీ... ట్రోఫీ కళ్లముందు కనిపించకపోవడంతో బీసీసీఐ అధికారికంగా రంగంలోకి దిగింది. ఏసీసీ వార్షిక సమావేశంలో నఖ్వీ తీరుపై బీసీసీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తాజాగా, అతడికి బీసీసీఐ కఠినంగా వార్నింగ్ ఇచ్చింది. ట్రోఫీని తక్షణమే భారత జట్టుకు అధికారికంగా అప్పగించాలి, లేకపోతే ఈ వ్యవహారాన్ని ఐసీసీ దాకా తీసుకెళ్తామని హెచ్చరించింది. ఈ మేరకు నఖ్వీకి అధికారిక ఈమెయిల్ పంపినట్లు బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

"నఖ్వీ స్పందించకపోతే.. ఐసీసీకి ఫిర్యాదు ఖాయం"

బీసీసీఐ దశలవారీగా ఈ వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్తుందని, భారత క్రికెటర్లకు గెలిచిన ట్రోఫీ ఖచ్చితంగా తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. కానీ మరోవైపు, ట్రోఫీ ప్రస్తుతం దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలో




ఉందని సమాచారం. నఖ్వీ మాత్రం స్పష్టంగా ఆదేశాలిచ్చారు – తన అనుమతి లేకుండా ఎవరూ దాన్ని కదిలించవద్దని, ఇతరులకు అప్పగించకూడదని.

ఇక గతంలోనే నఖ్వీ... "ఏసీసీ కార్యాలయంలో ట్రోఫీ అందజేస్తాను" అంటూ ప్రకటించినా, బీసీసీఐ మాత్రం "పాకిస్థాన్ మంత్రి చేతుల మీదుగా ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రోఫీ స్వీకరించం" అంటూ తేల్చిచెప్పింది.

మొత్తానికి... ట్రోఫీ గెలిచినా – గెలుపు గుర్తుగా చేతికి రాని పరిస్థితి!

భారత క్రికెట్ జట్టు గెలిచి గర్వించదగ్గ ట్రోఫీను తెచ్చినా.. రాజకీయ పరిస్థితుల, పరస్పర ఉద్విగ్నతల నడుమ అది ఇప్పటికీ అందుబాటులో లేదు. అభిమానుల ప్రశ్న ఇదే – "విజయం సాధించిన జట్టు చేతికి ట్రోఫీ ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయం?"

ఇప్పుడు బీసీసీఐ – ఐసీసీ దాకా వెళ్లాలనుకుంటోంది. నఖ్వీ స్పందన రాగానే తదుపరి చర్యలు స్పష్టమవుతాయి.



# అడిలైడ్ అంటే కోహ్లీకి పూనకాలే..

*విరామం తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టిన విరాట్ కోహ్లీ.. తొలి మ్యాచ్‌లో నిరాశపరిచాడు. కానీ ఇప్పుడు అతడి సీన్ రివర్స్ కావాలని అభిమానులంతా ఆశిస్తున్నారు. కోహ్లీకి అదృష్టమైన అడిలైడ్ వేదికపై రెండో వన్డే పోరుకు అతడు సిద్ధమయ్యాడు. సిరీస్ నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ తప్పనిసరిగా గెలవాల్సిన టీమిండియాకు, ఈసారి కోహ్లీ బ్యాట్ ఝుళిపించాలనే ఒత్తిడి ఉంది!*

*గురువారం అడిలైడ్ వేదికగా జరగనున్న రెండో వన్డేలో టీమిండియా గెలవాల్సిన అవసరం ఎంతో కీలకం. ఈ మ్యాచ్‌లో ఓడిపోతే సిరీస్‌ను చేజార్చుకున్నట్లే. అందుకే, కోహ్లీతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ నుండి అద్భుతమైన ప్రదర్శనే ఆశిస్తున్నారు అభిమానులు.*

*అడిలైడ్ కోహ్లీకి అదృష్ట మైదానం. మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌ల్లో అతను ఇప్పటి వరకు 975 పరుగులు చేసి, అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. 65 సగటుతో రాణించిన కోహ్లీ ఈ పరుగుల్లో 5 సెంచరీలు, 4 అర్ధశతకాలు సాధించాడు. ప్రత్యేకంగా వన్డేల్లో చూస్తే, అడిలైడ్‌లో 4 వన్డేలు ఆడి రెండు సెంచరీలు బాదిన కోహ్లీ, 61 సగటుతో 244 పరుగులు చేశాడు.*

*ఈ మైదానంలో కోహ్లీ వెనుక ఉన్న ఆటగాళ్లలో సర్ డాన్ బ్రాడ్‌మన్ (970), స్టీవ్ స్మిత్ (934), గ్రేగ్ చాపెల్ (747), షేన్ వాట్సన్ (729), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (687) ఉన్నారు. బ్రాడ్‌మన్ మినహా మిగతా ఆటగాళ్లందరూ కోహ్లీ కంటే ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడటం విశేషం. ఇదిలా ఉండగా, 2024–25 బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఇదే మైదానంలో జరిగిన డే/నైట్ టెస్టులో కోహ్లీ 7, 11 పరుగులతో విఫలమైన సంగతి తెలిసిందే.*

*ఇప్పుడు వన్డే వరల్డ్‌కప్ 2027ను లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, రోహిత్‌లకు ఈ మ్యాచ్ అగ్నిపరీక్షగా మారింది. రాణిస్తే ఒత్తిడి తీరుతుంది. లేదంటే విమర్శల ఊపు పెరగడం ఖాయం. అభిమానుల కళ్లన్నీ ఇప్పుడు కోహ్లీ బ్యాట్‌పైనే ఉన్నాయి – మరో అడిలైడ్ మ్యాజిక్‌కి ఆయన రెడీ అవుతున్నాడు!*



# కేఎల్ రాహుల్ ప్లేసింగ్‌పై శ్రీకాంత్ విమర్శలు

ఆస్ట్రేలియాతో పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వరుణుడు ఆటంకంతో 26 ఓవర్లలో కేవలం 136 పరుగులే చేసింది భారత్. డక్ వర్త్ లూయిస్ నియమాల ప్రకారం ఆసీస్ 131 పరుగుల లక్ష్యాన్ని 21.1 ఓవర్లలో 3 వికెట్లకు సులభంగా పూర్తిచేసుకుంది.

టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ పూర్తిగా నిరాశపరిచింది. రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లీ (0), శుభ్మన్ గిల్ (10), శ్రేయస్ అయ్యర్ (11) విఫలమయ్యారు. ఐదో, ఆరో స్థానాల్లో వచ్చిన అక్షర్ పటేల్ (31) మరియు కేఎల్ రాహుల్ (38) కొంచెం పోరాడినా గెలుపు సాధించలేకపోయారు.

ఈ మ్యాచ్ అనంతరం మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ బ్యాటింగ్ ఆర్డర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"కేఎల్ రాహుల్‌ను శ్రేయస్ అయ్యర్ కంటే ముందే బ్యాటింగ్ ఆర్డర్‌లోకి తేవాలి. అక్షర్ పటేల్ రాహుల్ కంటే ముందుగా రావడం అర్థరహితం. రాహుల్ లాంటి ప్లేయర్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని శ్రీకాంత్ పేర్కొన్నారు.

"ఆస్ట్రేలియాలో పరిస్థితులు భారతదేశం కన్నా భిన్నంగా ఉంటాయి. కాబట్టి రాహుల్‌కి ఎక్కువ బంతులు ఆడే అవకాశం ఇవ్వాలి. అలాగే నితీశ్ కుమార్ రెడ్డిని కూడా బ్యాటింగ్ ఆర్డర్ ముందు భాగంలోకి తేవాలి. లెఫ్ట్–రైట్ కాంబినేషన్ కోసం ఆటగాళ్ల స్థానాలను మార్చడం సరైనది కాదు" అని పేర్కొన్నారు.

# అది.. రిక్వెస్ట్‌లా లేదు

'వార్ 2' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత నాగవంశీ ఇచ్చిన స్పీచ్‌పై రవితేజ తాజాగా ఫన్నీ కామెంట్ చేశారు. అది అభిమానులకు విజ్ఞప్తి చేసినట్టుగా లేదని, థియేటర్లలో సినిమా చూసేందుకు రాకపోతే మీ పని చెబుతానని హెచ్చరించినట్టుగా ఉందంటూ నవ్వులు పూయించారు. దానిపై నిర్మాత స్పందిస్తూ.. "నేను,. ఎన్టీఆర్.. ఆదిత్యా చోప్రా, యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థను నమ్మాం. వాళ్లవైపు తప్పు జరిగింది. మనం దొరికిపోయాం" అని అన్నారు. 'మాస్ జాతర' ప్రమోషన్స్‌లో ఈ సందడి నెలకొంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన 'వార్-2' ఆగస్టులో విడుదలైన సంగతి తెలిసిందే. రవితేజ హీరోగా నూతన దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన చిత్రమే 'మాస్ జాతర. శ్రీలీల హీరోయిన్. నాగవంశీ నిర్మించారు. ఈనెల 31న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న సందర్భంగా.. రవితేజ, నాగవంశీతో డైరెక్టర్ కల్యాణ్ శంకర్ చిట్‌చాట్ నిర్వహించారు. సినిమా విషయంలో సోషల్ మీడియాలో ఎదురయ్యే విమర్శలపైనా ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇందులో ఏముంది? అంటూ కమర్షియల్ చిత్రాలను కొందరు తక్కువగా చూస్తున్నారని నాగవంశీ అభిప్రాయ పడ్డారు. అలాగని రవితేజతో 'గీతాంజలి' తీయలేను కదా అని పేర్కొన్నారు. అలా చేస్తే చూడరు కదా అంటూ రవితేజ తన మార్క్ కామెడీ పండించారు.



# వెంకీకి జోడీగా శ్రీనిధి



వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఎంపికైంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ వివరాలను మంగళవారం ప్రకటించింది నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్. చిత్ర బృందంలోకి ఆమెను స్వాగతిస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేసింది. 'కేజీయఫ్' చిత్రాలతో ఆకట్టుకున్న శ్రీనిధి.. నేరుగా ఇప్పటికే తెలుగులో నటించిన సంగతి తెలిసిందే. నాని 'హిట్ 3', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' సినిమాల్లో ఆమె సందడి చేసింది. వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్, 'మల్లీశ్వరి' తదితర చిత్రాలకు రచయితగా పనిచేసిన త్రివిక్రమ్.. ఆయనతో తెరకెక్కిస్తున్న తొలి సినిమా ఇదే. ఈ కాంబినేషన్‌లో మూవీని ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. వెంకటేశ్ హీరోగా రూపొందుతున్న ఈ 77వ చిత్రం టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.

# తట్టిలేపిన.. ఇన్సోమ్నియా




మంచి నిద్ర లేకుంటే వచ్చే అనర్థాలే ఇతివృత్తంగా బుల్లితెర వేదికగా విడుదలైన లఘు చిత్రం –"ఇన్సోమ్నియా". ఆధునిక జీవన శైలిలో బయలాజికల్ క్లాక్‌ను నిర్లక్ష్యం చేస్తే మనిషి ఆరోగ్యం ఎలా తిరోగమిస్తుందన్న కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తెచ్చాడు చిత్ర దర్శకుడు దేవేంద్ర నాయక్ భూక్య. రోజుల తరబడి నాణ్యమైన నిద్రకు కరువైన ఒక జంట ఎదుర్కొన్న ఆరోగ్య సమస్యలు... దాని పర్యవసానాలే 'ఇన్సోమ్నియా' కథాంశం. స్లీప్ సైకిల్‌ను డిస్టర్బ్ చేసుకుంటూ నైట్ డ్యూటీలకు అలవాటుపడిన నేటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల జీవన చిత్రానికి ఈ చిత్రం అద్దం పడుతోంది. రాత్రుళ్లు స్క్రీన్ టైమ్‌లో ఎక్కువగా గడిపేవారికి ఈ చిత్రం ఒక హెచ్చరిక. సినీఫైల్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత లచ్చిరాం బుకియా తెరకెక్కించిన చిత్రాన్ని దీపావళి రోజున యూట్యూబ్‌లో విడుదల చేశారు. క్లాసికల్ డాన్సర్లయిన సూరజ్‌రెడ్డి, రచన కృష్ణమూర్తి జోడీగా చిత్రాన్ని రక్తికట్టించారు. కెవెంకె రమేష్, రోని, చైల్డ్ ఆర్టిస్టులు సోనాక్షి నాయక్, అభయ్ కృష్ణదత్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. లఘు చిత్రానికి స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, కో-డైరెక్షన్ కోమలేశ్వర్ సాయి, సినిమాటోగ్రఫీ వసంత్ ఆకుల, సంగీతం విజయ్ ఉయ్యాల సమకూర్చారు. 17 నిమిషాల నిడివిగల "ఇన్సోమ్నియా" చిత్రం ప్రేక్షకులను తట్టిలేపి ఆరోగ్య స్పృహను అందిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

# సుజీత్.. మాటల్లో అంతరార్థం?

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈనెల 23నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. "ఓజీ గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభంనుంచి పూర్తయ్యేవరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేను" అని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణపరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్టై ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

# అత్త పాత్రలో కనిపిస్తా

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూదేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలత లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. "నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి.కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటి వరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించ లేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు.. ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు.మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటనంటే చాలా ఇష్టం. కానీ, అదే లక్ష్యం కాదు. 15ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యమిచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను. కానీ, దానికి ప్రాధాన్యమివ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేది" అని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయ న్నారు. మహిళా ప్రాధాన్యమున్న చిత్రాల్లో ఛాన్సు వస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్టు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నా రు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్టు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గమంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.



# లైనప్ పెంచుతున్న చిరు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు తీవ్రంగా కష్టపడుతున్నారు. ఇప్పటికే ఆయన నటించిన సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సినిమాతోపాటు కామెడీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' అనే సినిమాను సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని చిరు ఫిక్స్ అయ్యాడు. అయితే, ఈ సినిమాల తర్వాత కూడా చిరు తన నెక్స్ట్ చిత్రాల లైనప్‌లో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే శ్రీకాంత్ ఓదెల, బాబీలాంటి డైరెక్టర్స్‌తో సినిమా కమిటైన చిరు, ఇప్పుడు మరో డైరెక్టర్‌కు కూడా పచ్చజెండా ఊపినట్టు తెలుస్తోంది. దర్శకుడు వెంకీ కుడుముల చిరంజీవి కోసం ఓ హిలేరియస్ ఎంటర్‌టైనర్ కథను రెడీ చేశాడని.. ఈ కథను చిరుకి వినిపించగా, ఆయన కూడా ఆసక్తి చూపారని.. త్వరలోనే ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశముందని సినీ సర్కిల్స్ టాక్. దీన్నిబట్టి చూస్తే, చిరంజీవి ఈసారి ఆచితూచి అడుగులు వేయడమే కాకుండా మంచి స్క్రిప్ట్ సెలక్షన్ కూడా చేస్తున్నాడని చెప్పాలి.



# పొన్నప్ప (అట్ ద రేట్ ఆఫ్) మైసా

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఆమె నటించిన లేటెస్ట్ చిత్రం 'థామా' నేడు ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నాడు. దీని తర్వాత 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాన్నీ రిలీజ్‌కు రెడీ చేస్తోంది రష్మిక. వీటి తర్వాత నెక్స్ట్ ప్రాజెక్ట్‌గా 'మైసా'ను ప్రకటించిం ది స్టార్ బ్యూటీ. రవీంద్ర పుల్లె డైరెక్ట్ చేస్తున్న చిత్రం ప్రేక్షకులను మెప్పించే కంటెంట్‌తో రాబోతున్నట్టు మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో నటుడు తారక్ పొన్నప్ప వైవిధ్య మైన పాత్ర పోషిస్తున్నాట. తెలుగులో పలు చిత్రాలలో నటించిన నటుడు 'పుష్ప-2'లో తన విలనిజం తో మెప్పించాడు.ఇక ఇప్పుడు రష్మిక నటిస్తున్న 'మైసా'లో తాను నటిస్తున్నట్టు సోషల్ మీడియా లో ఒక పిక్చర్‌ను వదిలాడు. అది చూస్తే.. సినిమాలో పొన్నప్ప పాత్ర ఎలా ఉండబో తుందా?అన్న ఆసక్తి రేకెత్తుతోంది. ఈ ప్రాజెక్టు కు జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చోన్న విషయం తెలిసిందే.

